RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:109 MONDAY ,SEPTEMBER 28,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :109 సోమవారం, సెప్టెంబర్ 28, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## భగ్గుమంటున్న సన్న బియ్యం ధరలు

**గత మూడు నెలలుగా ఎగబాకుతున్న ధరలు**

**క్వింటాలుకు రూ. 800 నుండి రూ. 1200 వరకు పెరిగిన వైనం**

**సామాన్యుల జేబులకు చిల్లులు..**

**లబోదిబోమంటున్న వినియోగదారులు**




తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ:రాష్ట్రంలో సన్న బియ్యం ధరలు అమాంతం పెరిగిపోతుండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు ఇప్పటికే ఆకాశాన్ని మిగతా2లో

## సూపర్ ఎల్ నినో ఎఫెక్ట్ 20 ఏళ్ల తర్వాత పెరగాల్సిన ఉష్ణోగ్రతలు ఆరు నెలల్లో హైక్ చలికాలంలోనూ వడగాలులు



తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ : సూపర్ ఎల్ నినో మరణాల అంచనాకు రెండు ప్రాతిపాదికలు యూనివర్సిటీ ఆఫ్ చికాగో సంచలన నివేదికలోని వివరాలు తెలిపిన ఎమిలీ గ్రోవర్ కోపెక్ ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు తీవ్రరూపం దాల్చుతున్న వేళ మానవళిని మరో ముప్పు కమ్ముకోనుంది. రానున్న ఆరు నెలల్లో సంభవించనున్న 'సూపర్ ఎల్ నినో' ప్రభావం వల్ల భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది అదనపు మరణాలు సంభవించే అవకాశం ఉందని యూనివర్సిటీ ఆఫ్ చికాగోకు చెందిన ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ (ఈపీఐసీ) తన తాజా నివేదికలో హెచ్చరించింది. ప్రపంచవ్యాప్తంగా




## అయోధ్య రామాలయంలో 105 సార్లు విరాళాల చోరీ...

తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ

సంచలనం సృష్టించిన అయోధ్య రామమందిరం విరాళాల చోరీ కేసులో విస్తుపోయే విషయాలు బయటపడుతున్నాయి. ఆలయంలో దాదాపు 105 సార్లు విరాళాల చోరీ జరిగినట్లు ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సుప్రీంకోర్టుకు సమర్పించిన స్టేటస్ నివేదికలో వెల్లడించింది. హుండీ లెక్కింపు గదిలోని సీసీటీవీ దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించగా ఎలాంటి అనుమతి లేకుండా డబ్బులను పక్కన పెట్టడం మరియు దాచడం లాంటి దృశ్యాలు రికార్డయ్యాయని దర్యాప్తు బృందం కోర్టుకు మిగతా2లో

## ఖైరతాబాద్‌లో పొలిటికల్ తలరాతలు

## తిరగబడే ముప్పు ముంచుకొస్తుందా..?




తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ:హైదరాబాద్ రాజధాని పరిధిలోని ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక ఖాయమైన వేళ.! రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. సుప్రీం కోర్టు తీర్పు తర్వాత ఇక్కడ బైపోల్‌కు రంగం సిద్ధమవుతుండటంతో ప్రధాన పార్టీలు అభ్యర్థుల వేటలో ముమ్మరంగా నిమగ్నమయ్యాయి. అయితే మరోవైపు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ నియోజకవర్గంలో మిగతా2లో



## భారతదేశపు తొలి LNG రైలు- జెండా ఊపి ప్రారంభించిన అమిత్ షా

తెలంగాణ పత్రిక ప్రతినిధి :కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలు తప్ప మరేమీ జరగలేదని అమిత్ షా విమర్శ- మోదీ పాలనలో రైల్వేలో సమూల మార్పులు జరిగాయని స్పష్టం- గత 12 ఏళ్లలో మోదీపై ఎవరూ అవినీతి ఆరోపణలు చేయలేకపోయారన్న షాకాంగ్రెస్ హయాంలో కుంభకోణాలు తప్ప మరేమీ జరగలేదని, కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో రైల్వేలో సమూల మార్పులు జరిగాయని కేంద్ర హోంమంత్రి అమిత్? షా పేర్కొన్నారు. గత 12 ఏళ్లలో మోదీపై ఎవరూ అవినీతి ఆరోపణలు చేయలేకపోయారని చెప్పారు. అర్థరహితంగా మాట్లాడే కాంగ్రెస్? పార్టీని వాస్తవాలు, గణాంకాల ఆధారంగా చర్చకు రావాలని సవాలు చేయాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం గుజరాత్‌లోని సబర్మతి రైల్వే స్టేషన్ నుంచి భారతదేశపు తొలి ఎల్‌ఎన్‌జీ+ (లిక్విఫైడ్? నేచురల్ గ్యాస్?) రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో షా ప్రసంగించారు. 2014లో మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైల్వే వ్యవస్థలో అనేక నూతన సదుపాయాలను కల్పించడంతో పాటు వాటిని ఆధునీకరించారు. మోదీ ప్రభుత్వ హయాంలో 11,000 కిలోమీటర్ల రైలు

## విజయదశమి నాటికి మెట్రో స్వాధీనం!

### అధికారులకు లక్ష్యం విధించిన ప్రభుత్వం

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: మెట్రో స్వాధీన ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించింది. విజయదశమి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సర్కారు లక్ష్యం విధించింది. రుణ సమీకరణ యత్నాలు ఫలించనట్లయితే ప్రత్యామ్నాయ మార్గాలేమిటనే దానిపై ఆలోచన చేస్తోంది.విజయదశమి నాటికి మెట్రో మొదటిదశ స్వాధీనం చేసుకునే విధంగా



ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని విధించింది. కేంద్రం సూచించినట్లుగా మిగతా2లో



## సైబర్ కేటుగాళ్ల వలలో ఎర్రగడ్డ డాక్టర్..

### రూ.14.61 కోట్లు స్వాహా..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: నగరంలో సైబర్ నేరగాళ్లు విచక్షణారహితంగా విరుచుకుపడుతున్నారు. రోజుకో కొత్త పంథాలో అమాయకులను, చదువుకున్న వారిని లక్ష్యంగా చేసుకుని 2లో



## ప్రాజెక్టు నిండుగా పంటలు ఎండగా!

## పోచారం చివరి ఆయకట్టుకు నీరేది.

తెలంగాణ పత్రిక ప్రతినిధి: పోచారం ప్రాజెక్టు నిర్వహణను అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వాలు మారినా జలాశయ నిర్వహణలో మాత్రం మార్పు లేదు. కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. చివరి ఆయకట్టు వరకు నీరు రాకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. కామారెడ్డి జిల్లాలో సాగు నీటి పరంగా పోచారం జలాశయం ప్రధానమైంది. ప్రాజెక్టు నుంచి పది వేల ఎకరాలకు రెండు పంటలకు పుష్కలంగా నీరందుతున్నా, నిధుల లేమి కారణాలతో కొన్నేళ్లుగా ప్రాజెక్టు మరమ్మతులు అటకెక్కాయి. ప్రధాన, ఉప కాలువలు శిథిలావస్థకు చేరి తూములు దెబ్బతిన్నాయి. ఏటా ప్రాజెక్టు నిండుతున్నా చివరి ఆయకట్టుకు నీరందని పరిస్థితి నెలకొంది.ప్రభుత్వాలు మారినా జలాశయ నిర్వహణలో మార్పు లేదు కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం జలాశయం పరిస్థితి ఏటికేడు మిగతా2లో



# భగ్గుమంటున్న సన్న బియ్యం ధరలు

రాష్ట్రంలో సన్న బియ్యం ధరలు అమాంతం పెరిగిపోతుండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు ఇప్పటికే ఆకాశాన్ని తాకుతుండగా, ఇప్పుడు నిత్యం తినే సన్న బియ్యం ధరలు కూడా చుక్కలు చూపిస్తుండటంతో సామాన్యుల కుటుంబ బడ్జెట్ తలకిందులవుతోంది. గత మూడు నెలలుగా మార్కెట్‌లో సన్న బియ్యం ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయని వ్యాపారులు, మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. రకాన్ని బట్టి క్వింటాల్ బియ్యం ధరపై రూ. 800 నుంచి రూ. 1200 వరకు అదనంగా పెరిగినట్లు స్పష్టమవుతోంది. గతంలో తక్కువ ధరకు దొరికిన సాధారణ సన్న బియ్యం కూడా ఇప్పుడు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయాయి. మిల్లుల వద్ద వరి నిల్వలు తగ్గడం, సరఫరా సరైన రీతిలో జరగకపోవడం మరియు రవాణా ఖర్చులు పెరగడం వల్ల ఈ వ్యాపారులు ధరలను భారీగా పెంచినట్లు తెలుస్తోంది. డిమాండ్‌కు తగ్గట్టుగా బియ్యం రాకపోవడంతో హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లలో ప్రతివారం ధరలు మారుతూ వినియోగదారులపై అదనపు భారం పడుతోంది. బియ్యం ధరల ఈ హఠాత్ పెరుగుదల వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి మార్కెట్‌లో బియ్యం ధరలను సమీక్షించాలని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటూ బియ్యం ధరలను నియంత్రించాలని ప్రజలు, వినియోగదారుల సంఘాలు కోరుతున్నాయి.

## సూపర్ ఎల్ నినో ఎఫెక్ట్ 20 ఏళ్ల తర్వాత పెరగాల్సిన ఉష్ణోగ్రతలు ఆరు నెలల్లో హైక్ చలికాలంలోనూ వడగాలులు

సూపర్? ఎల్? నినో మరణాల అంచనాకు రెండు ప్రాతిపాదికలు యూనివర్సిటీ ఆఫ్ చికాగో సంచలన నివేదికలోని వివరాలు తెలిపిన ఎమిలీ గ్రోవర్ కోపెక్ ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు తీవ్రరూపం దాల్చుతున్న వేళ మానవళిని మరో ముప్పు కమ్ముకోనుంది. రానున్న ఆరు నెలల్లో సంభవించనున్న 'సూపర్ ఎల్ నినో' ప్రభావం వల్ల భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది అదనపు మరణాలు సంభవించే అవకాశం ఉందని యూనివర్సిటీ ఆఫ్ చికాగోకు చెందిన ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ (ఈపీఐసీ) తన తాజా నివేదికలో హెచ్చరించింది. ప్రపంచవ్యాప్తంగా 4,51,000 లక్షలు, భారత్‌లో 15,800 అదనపు మరణాలు సంభవిస్తాయని ఈ నివేదిక అంచనా వేసింది. గ్లోబల్ స్థాయిలో ప్రకంపనలు సృష్టిస్తున్న ఈ నివేదిక శాస్త్రీయ పద్ధతులు, విశ్లేషణ విధానాలను ఈ పరిశోధనలో భాగమైన ఎమిలీ గ్రోవర్ కోపెక్ వివరించారు. ఈ 'ఎల్ నినో' వల్ల ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే ఏకంగా 1.2 డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా పెరిగే అవకాశం ఉందని యూనివర్సిటీ ఆఫ్ చికాగో నివేదిక చెబుతోంది. రానున్న రెండు దశాబ్దాల్లో సాధారణ వాతావరణ మార్పుల కారణంగా సంభవించాల్సిన అత్యధిక ఉష్ణోగ్రతలు, ఈ ఒక్క 'సూపర్ ఎల్ నినో వల్ల మనం ఇప్పుడే చూడాల్సి వస్తుందని నివేదిక చెబుతోంది. శీతాకాలం, వేసవి అనే తేడా లేకుండా రానున్న కాలంలో తీవ్ర వడగాల్పులు ప్రజలను హడలెత్తించున్నాయి.

**మరణాల అంచనాకు రెండు ప్రాతిపాదికలు**

ఈ నివేదికలో పేర్కొన్న మరణాల గణాంకాలు వట్టి మాటలు కాదని, దీని వెనుక పక్కా శాస్త్రీయ విశ్లేషణ, పరిశోధనా పద్ధతులు ఉన్నాయని గ్రోవర్ కోపెక్ స్పష్టం చేశారు. ఈ అంచనాకు ప్రధానంగా రెండు ప్రాతిపదికలు తీసుకున్నట్లు వివరించారు. అందులో ఒకటి కాలానుగుణ ఉష్ణోగ్రత అంచనాలు, రెండోది ఉష్ణోగ్రతలకు, మరణాలకు మధ్య ఉన్న సంబంధం ఆధారంగా ఈ నివేదికను తయారు చేసినట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత విశ్వసనీయమైన యూరోపియన్ సెంటర్ ఫర్ మీడియం- రేంజ్ వెదర్ ఫోర్కాస్ట్స్ వ్యవస్థ నుంచి ఉష్ణోగ్రత అంచనాలను సేకరించినట్లు గ్రోవర్ కోపెక్ పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న పలు రకాల వాతావరణ సూచనలతో పోలిస్తే, ఈ వ్యవస్థ చూపించే అంచనాలు వాస్తవిక దృక్పథంతో ఉంటాయని చెప్పారు. కేవలం ఉష్ణోగ్రతలు పెరగడమే కాకుండా, మానవ ఆరోగ్యంపై అవి ఏ విధంగా ప్రభావం చూపుతాయనే దానిపై గతంలో లోతైన పరిశోధన జరిగింది. నవంబర్ 2022లో ప్రఖ్యాత 'క్వార్టర్లీ జర్నల్ ఆఫ్ ఎకనామిక్స్' పత్రికలో ప్రచురితమైన పరిశోధనా సూత్రాన్ని ఇక్కడ ప్రాతిపదికగా తీసుకున్నట్లు వెల్లడించారు. గతంలో సుదూర భవిష్యత్తు కోసం వాతావరణ నమూనాలను అంచనా వేయడానికి వాడిన ఈ ఫార్ములానే ఇప్పుడు తాము కూడా ఉపయోగించామని పేర్కొన్నారు.

**1996-2025 కాలపరిమితిని ఎంచుకోవడానికి కారణాలు**

ఈ అధ్యయనం కోసం 1996 నుంచి 2025 వరకు గల నిర్దిష్ట ఉష్ణోగ్రతల కాలపరిమితిని పరిశోధకులు ఎంచుకున్నారు. అయితే, ఆ కాలపరిమితిని ఎందుకు ఎంచుకున్నారనే ప్రశ్నకు గ్రోవర్ కోపెక్ స్పందించారు. ప్రభుత్వాలు ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రణాళికలకు ఈ గణాంకాలు నేరుగా ఉపయోగపడాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో వనరులను కేటాయించడానికి, ముందస్తు చర్యలు తీసుకుని ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రస్తుత వాస్తవ పరిస్థితులతో కూడిన సమాచారం అత్యంత అవసరమని చెప్పారు. 30 సంవత్సరాల కాలాన్ని బేస్‌లైన్‌గా తీసుకోవడం అంతర్జాతీయంగా ప్రామాణికమని, అందుకే తాజా మూడు దశాబ్దాల కాలాన్ని పరిగణలోకి తీసుకున్నట్లు స్పష్టం చేశారు.

**ఈ నివేదికపై నిపుణులు ఏం అన్నారంటే**

ఈ అధ్యయనం ముందస్తు హెచ్చరిక లాంటిదని నేచురల్ రిసోర్సెస్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రతినిధి అభియాంత్ తివారీ కొనియాడారు. అయితే, ఇది అంచనా మాత్రమేనని, దీని పూర్తి విధివిధానాలు, విస్తృతమైన సమీక్షను పూర్తి చేసుకోవాల్సి ఉందని తెలిపారు. అయినప్పటికీ, దేశంలో ఇప్పటికే అమలులో ఉన్న 'హీట్ యాక్షన్ ప్లాన్స్' అనుభవం ద్వారా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా సన్నద్ధమవ్వడానికి ఇది ఒక గొప్ప అవకాశమన్నారు. దక్షిణాసియా ప్రాంతం ఈ ఉష్ణోగ్రతల తీవ్రతను అత్యధికంగా ఎదుర్కొనే ప్రమాదముందని ఎయిమ్స్ వైద్య నిపుణులు డాక్టర్ హర్షల్ రమేశ్? సాల్వ్ హెచ్చరించారు. వేడిమి వల్ల కలిగే అనారోగ్యాలు, మరణాల గురించి మనకు ఇప్పటికే స్పష్టమైన అవగాహన ఉందని, ఈ నివేదిక దానిని మరింత బలోపేతం చేసిందన్నారు. ఈ ముప్పు నుంచి బయటపడాలంటే కేవలం హెచ్చరికలతో సరిపెట్టకుండా, డేటా ఆధారిత విధాన రూపకల్పన అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. జాతీయ, స్థానిక స్థాయిలలో బలమైన మార్పిడి వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేస్తున్నారు. వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు, గర్భిణీలు, చిన్నారులు, బహిరంగ ప్రదేశాలలో పనిచేసే శ్రామికులు, కూలీలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వాలు ఇప్పటి నుంచే సమన్వయంతో కూడిన 'ఈక్విటీ-డ్రివెన్' విధానాలను అమలు చేస్తే భవిష్యత్తులో వచ్చే సూపర్ ఎల్ నినో నుంచి వేలాది ప్రాణాలను ప్రాణాలను కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# ఖైరతాబాద్‌లో పొలిటికల్ తలరాతలు తిరగబడే ముప్పు ముంచుకొస్తుందా..?

అయితే మరోవైపు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో భాగంగా మీరే ఆ ఓటర్ అని నిరూపించుకోమంటూ నియోజకవర్గంలోని ఏకంగా 42 శాతం మంది ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటీసులు రాజకీయ వర్గాల్లో గుబులు రేపుతున్నాయి. నియోజకవర్గంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు ముందు మొత్తం రెండు లక్షల 93 వేల 667 మంది ఓటర్లు ఉండగా అందులో ఏకంగా లక్షా 23 వేల 472 మందికి ఎన్నికల కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఓటర్లు ఇళ్ల వద్ద అందుబాటులో లేకపోవడం, ఇచ్చిన చిరునామా ట్రేస్ అవకపోవడం, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు తరలిపోవడం, ఒక ఓటరుకు ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు ఉండటం మరియు చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి కారణాల ఆధారంగా ఈ నోటీసులు జారీ అయ్యాయి. అయితే అధికారులు జారీ చేసిన లక్షా 23 వేల 472 నోటీసులకు గాను వారాలు గడుస్తున్నా కేవలం 15 వేల నుంచి 20 వేల మంది ఓటర్లు మాత్రమే స్పందించి తమ వివరాలు సమర్పించారు. తుది ఓటర్ల జాబితా రూపకల్పనకు మరో నెలన్నర సమయం ఉన్నప్పటికీ స్పందన చాలా మందకొడిగా ఉండటంతో ఎగిరిపోయే ఓట్లే ఎక్కువగా ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. నియోజకవర్గంలో దాదాపు 60 వేల నుంచి 70 వేల ఓట్లు రద్దయ్యే అవకాశం కనిపిస్తోంది. నికరంగా మిగిలేది లక్షా 70 వేల ఓట్లేనని లెక్కలు చెబుతున్న వేళ ఈ రకంగా భారీగా ఓట్ల రద్దు జరగడం రాబోయే ఉప ఎన్నికలో ఏ పార్టీ విజయావకాశాలను దెబ్బతీస్తుందోనని నేతల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

# విజయదశమి నాటికి మెట్రో స్వాధీనం

మెట్రో స్వాధీన ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించింది. విజయదశమి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సర్కారు లక్ష్యం విధించింది. రుణ సమీకరణ యత్నాలు ఫలించనట్లయితే ప్రత్యామ్నాయ మార్గాలేమిటనే దానిపై ఆలోచన చేస్తోంది. విజయదశమి నాటికి మెట్రో మొదటిదశ స్వాధీనం చేసుకునే విధంగా ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని విధించింది. కేంద్రం సూచించినట్లుగా మెట్రో ఈ బాధ్యతను ఎస్‌బీఐ క్యాప్స్‌కు ఇదివరకే అప్పగించింది. ఈ సంస్థ గుజరాత్ గిఫ్ట్‌సిటీ, ముంబయిలోని బ్యాంకులతో సంప్రదింపులు జరిపింది. కానీ బ్యాంకులు చెప్పే వడ్డీ రేటే ప్రధాన సమస్యగా మారింది. మెట్రోను స్వాధీనం చేసుకోవాలంటే పలు బ్యాంకుల నుంచి ఎల్?అండ్?టీ సంస్థ తీసుకున్న రూ.13,600 కోట్ల రుణాలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ రుణాలపై సరాసరిన ఏడెనిమిది శాతం వరకు వడ్డీ ఉన్నందున అంతకంటే తక్కువకే రుణాలు పొందగలిగినప్పుడు మాత్రమే ప్రభుత్వంపై అదనపు భారం తగ్గుతుంది.

**వడ్డీ రేటు ఎక్కువగా ఉండటంతో**

ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్‌ఎఫ్‌సీ) వడ్డీరేటు 4 శాతం లోపే ఇచ్చేందుకు సిద్ధమైనప్పటికీ చివరి నిమిషంలో రుణం ఆగిపోయింది. ఆ సంస్థ కొంత మొత్తాన్ని జపాన్ కరెన్సీ యెన్‌ల రూపంలో, మరికొంత మొత్తం రూపాయల్లో ఇచ్చేందుకు మొదట అంగీకరించింది. దీనివల్ల రెండూ కలిపి సగటు వడ్డీరేటు నాలుగు శాతం లోపే ఉంటుంది. ఇదే తరహాలో తక్కువ వడ్డీ రేటుకు అప్పులిచ్చే బ్యాంకుల కోసం ఎస్‌బీఐ క్యాప్స్ ప్రయత్నిస్తోంది. తాజాగా (యూబీఐ) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోన్? ఇచ్చేందుకు ముందుకొచ్చినప్పటికీ వడ్డీరేటు ఏడు శాతానికి పైనే చెబుతోంది.

**ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి**

రుణ సమీకరణ యత్నాలు ఫలించనట్లయితే ప్రత్యామ్నాయ మార్గాలేమిటనే అంశంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. హెచ్‌ఎండీఏ నుంచి నిధులు సమకూర్చేందుకు సంబంధించి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తోంది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్(ఐఆర్?ఎఫ్?సీ) లోన్? కోసం కూడా ప్రయత్నాలను కొనసాగిస్తోంది. గతంలో కుదిరిన అగ్రిమెంట్ ప్రకారం రుణాలను విడుదల చేయాలని మెట్రో అధికారులు ఎప్పటికప్పుడు వినతిపత్రాలు రాస్తూనే ఉన్నారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్?-1లోని ఎల్ అంట్ టీ సంస్థ వాటాను తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు ఈ ఏడాది ఏప్రిల్ 29వ తేదీన షేర్ పర్చేజ్ అగ్రిమెంట్ ఒప్పందం కుదిరింది. రూ.1461.47 కోట్లతో ఈక్విటీ కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకున్నారు. అప్పటి నుంచి లోన్లపై వడ్డీ భారం ప్రభుత్వంపైనే పడుతోంది. జూన్ 30వ తేదీ నాటికి రుణ సమీకరణ ప్రక్రియ పూర్తవుతుందని ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ సెబీకి సమాచారం ఇచ్చింది. కారణాలు తెలియకుండా లోన్? ఆగిపోవడం వల్ల సెప్టెంబర్ 30కల్లా పూర్తవుతుందని మరోసారి సెబీ దృష్టికి తీసుకెళ్లింది. మరోవైపు ఓల్డ్?సిటీ మెట్రో రైలు ఆలస్యం అయ్యే కొద్దీ అంచనా వ్యయం మాత్రం పెరుగుతూనే ఉంది. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ ప్రతిపాదిత రూట్?కు మొదట్లో రూ.2 వేల కోట్లు అవుతుందని అంచనా వేశారు. 2024వ తేదీ నవంబర్?లో కేంద్రానికి డీపీఆర్ వివరాలు పంపే నాటికి అది రూ.2,741 కోట్లకు చేరింది.

# సైబర్ కేటుగాళ్ల వలలో ఎర్రగడ్డ డాక్టర్.. రూ.14.61 కోట్లు స్వాహా..!

నగరంలో సైబర్ నేరగాళ్లు విచక్షణారహితంగా విరుచుకుపడుతున్నారు. రోజుకో కొత్త పంథాలో అమాయకులను, చదువుకున్న వారిని లక్ష్యంగా చేసుకుని కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. తాజాగా ఒక మహిళ మాటలు నమ్మి, భారీ మోసానికి గురై ఏకంగా రూ.14.61 కోట్లు పోగొట్టుకున్నారు నగరానికి చెందిన ఒక వైద్యుడు. సంఘటన వివరాలు: హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ ప్రాంతానికి చెందిన 44 ఏళ్ల డాక్టర్‌కు ఇటీవల ఒక మహిళతో పరిచయం ఏర్పడింది. సదరు మహిళ మాటలతో డాక్టర్‌ను పూర్తిగా నమ్మించింది. ఆన్ లైన్ పెట్టుబడుల పేరుతో భారీగా లాభాలు వస్తాయని ఎర వేసింది. ఆమె మాయమాటలు నిజమేనని నమ్మిన డాక్టర్, సైబర్ నేరగాళ్లు సూచించిన ఖాతాల్లో విడతల వారీగా డిపాజిట్లు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే సదరు బాధితుడి నుంచి సైబర్ కేటుగాళ్లు విడతల వారీగా ఏకంగా రూ. 14.61 కోట్లు డిపాజిట్ చేయించుకుని ఆపై పరారయ్యారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు వెంటనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు - దర్యాప్తు: బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. డబ్బులు బదిలీ అయిన బ్యాంక్ ఖాతాలు, ఫోన్ నంబర్ల ఆధారంగా సైబర్ కేటుగాళ్ల ముఠా కోసం గాలిస్తున్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ ఆఫర్లను నమ్మవద్దని, సైబర్ నేరాల పట్ల ప్రజలు మరియు విద్యావంతులు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు.

## భారతదేశపు తొలి LNG రైలు- జెండా ఊపి ప్రారంభించిన అమిత్ షా..

కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో రైల్వేలో సమూల మార్పులు జరిగాయని కేంద్ర హోంమంత్రి అమిత్? షా పేర్కొన్నారు. గత 12 ఏళ్లలో మోదీపై ఎవరూ అవినీతి ఆరోపణలు చేయలేకపోయారని చెప్పారు. అర్థరహితంగా మాట్లాడే కాంగ్రెస్? పార్టీని వాస్తవాలు, గణాంకాల ఆధారంగా చర్చకు రావాలని సవాలు చేయాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం గుజరాత్‌లోని సబర్మతి రైల్వే స్టేషన్ నుంచి భారతదేశపు తొలి ూచీ+ (లిక్విఫైడ్? నేచురల్ గ్యాస్?) రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో షా ప్రసంగించారు. 2014లో మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైల్వే వ్యవస్థలో అనేక నూతన సదుపాయాలను కల్పించడంతో పాటు వాటిని ఆధునీకరించారు. మోదీ ప్రభుత్వ హయాంలో 11,000 కిలోమీటర్ల రైలు కారిడార్‌ను 4-ట్రాక్ నెట్‌వర్క్‌గా మార్చే పనులు జరుగుతున్నాయి. దీనివల్ల రవాణా ఎంతో సులువు అవుతుంది. ప్రత్యేక సరకు రవాణా కారిడార్, ర్యాపిడ్ రైల్ సిస్టమ్, ప్రీమియం స్టేషన్లు, ఇవన్నీ మోదీ ప్రారంభించినవే. అంతేకాక, హైడ్రోజన్‌తో నడిచే రైలును కూడా ఆయనే ప్రారంభించారు. దీని ద్వారా సాంకేతికత కలిగిన టాప్? 4 దేశాల సరసన భారత్?ను నిలబెట్టారు. సరుకు రవాణాను సులభతరం చేసి, రవాణా సామర్థ్యం పెంచేందుకు ముంబయి నుంచి వడోదరకు నడిపిన మొదటి 'లాంగ్ డబుల్ స్టాక్ కంటైనర్ రైలు' ట్రయల్ రన్ విజయవంతమైంది."

అమిత్? షా, కేంద్ర హోంమంత్రి

ఆత్మనిర్భర్ భారత్' భావనలను బలోపేతం చేసిన మోదీ

మోదీ ప్రభుత్వం, రైళ్లలో 97 శాతం బయో-టాయిలెట్లను ఏర్పాటు చేసిందని, అలాగే 87 శాతం ూఎదీ కోచ్‌లను భారతదేశంలోనే తయారు చేశారని అమిత్ షా పేర్కొన్నారు. వీటితో పాటు రైల్వే విద్యుదీకరణ 70 శాతానికి పెరిగిందని, రైల్వే భద్రతకు సంబంధించి బడ్జెట్ 67 శాతం పెరిగిందని, అలాగే లోకోమోటివ్ (ఇంజిన్) తయారీ సామర్థ్యం కూడా 66 శాతం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' భావనలను మోదీ బలోపేతం చేశారని చెప్పారు. '2015-16లో రైల్వేలు 293 కోట్ల లీటర్ల డీజిల్‌ను వినియోగించాయి. 2024-25 నాటికి ఇది 108 కోట్ల లీటర్లకు తగ్గింది. 2030 నాటికి ఇది సున్నాకి చేరుతుంది. ఫలితంగా విదేశీ కరెన్సీని ఆదా చేయగలుగుతాం' అని షా పేర్కొన్నారు. 2010-11లో ఏటా కేవలం 75 కి.మీ. మేర రైల్వే మార్గాల విద్యుదీకరణ జరగ్గా, 2023-24 నాటికి ఆ సంఖ్య 7,188 కి.మీ.కి పెరిగిందని షా చెప్పారు. అంతేకాదు, రైల్వే శాఖ 99.6 శాతం విద్యుదీకరణను పూర్తి చేసిందని, మిగిలిన 0.3 శాతాన్ని కూడా తాము పూర్తి చేస్తామని చెప్పారు. విద్యుదీకరణ విషయంలో చైనాలో 92 శాతం, స్పెయిన్‌లో 68 శాతం, ఫ్రాన్స్‌లో 60 శాతం, బ్రిటన్ వంటి దేశంలో 49 శాతం పురోగతి ఉంది. కానీ, భారత్?లో మాత్రం దీన్ని 100 శాతానికి చేర్చే దిశగా తాము ముందుకు సాగుతామని షా పేర్కొన్నారు.

## అయోధ్య రామాలయంలో 105 సార్లు విరాళాల చోరీ... వెలుగుచూసిన షాకింగ్ నిజాలు..!

సంచలనం సృష్టించిన అయోధ్య రామమందిరం విరాళాల చోరీ కేసులో విస్తుపోయే విషయాలు బయటపడుతున్నాయి. ఆలయంలో దాదాపు 105 సార్లు విరాళాల చోరీ జరిగినట్లు ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సుప్రీంకోర్టుకు సమర్పించిన స్టేటస్ నివేదికలో వెల్లడించింది. హుండీ లెక్కింపు గదిలోని సీసీటీవీ దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించగా ఎలాంటి అనుమతి లేకుండా డబ్బులను పక్కన పెట్టడం మరియు దాచడం లాంటి దృశ్యాలు రికార్డయ్యాయని దర్యాప్తు బృందం కోర్టుకు తెలిపింది. ఈ విరాళాల చోరీ కేసులో 59 పేజీల నివేదిక ఆధారంగా ఇప్పటికే ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, ఇప్పటివరకు 173 మంది సాక్షులను విచారించి వారి స్టేట్‌మెంట్లు సేకరించారు. అయితే సోషల్ మీడియాలో ప్రచారమైన వెండి ఇటుకలు, రాముడి పాదుకలు మరియు రామచరితమానస్ కాపీల మాయంపై స్పందించిన సిట్, భక్తులు సమర్పించిన విలువైన కానుకలన్నీ సురక్షితంగానే ఉన్నాయని, వాటి లెక్కింపు రికార్డుల్లో ఎలాంటి తేడాలు లేవని తేల్చిచెప్పింది. రసీదులు ఉన్న మరియు లేని విలువైన కానుకలను ఎస్‌బీఐ లాకర్లలో భద్రపరిచినట్లు సిట్ తెలిపింది. విరాళాల చోరీ వివాదం నేపథ్యంలో రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌లో పారదర్శకత పెంచేందుకు పాలనాపరమైన మార్పులు చేపట్టారు. సిట్ సమర్పించిన ఈ సంచలన నివేదికను రికార్డుల్లోకి తీసుకున్న సుప్రీంకోర్టు, కేసు దర్యాప్తును వేగవంతం చేసి చార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశించింది...

## ప్రాజెక్టు నిండుగా పంటలు ఎండగా! పోచారం చివరి ఆయకట్టుకు నీరేది.?

ఏటా ప్రాజెక్టు నిండుతున్నా చివరి ఆయకట్టుకు నీరందని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాలు మారినా జలాశయ నిర్వహణలో మార్పు లేదు. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం జలాశయం పరిస్థితి ఏటికేడు అధ్వానంగా మారుతోంది. నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి పరిధిలో పది వేల ఎకరాలు సాగవుతున్నా, ఏళ్లుగా ప్రాజెక్టు నిర్వహణను అధికారులు గాలికొదిలేశారు. ప్రభుత్వాలు మారుతున్నా జలాశయ నిర్వహణలో మార్పు రావడం లేదు. ప్రధాన కాలువతో పాటు, పంపిణీ కాలువల పరిస్థితి తీసికట్టుగా తయారైంది. కాలువలు, తూములు దెబ్బతిని శిథిలావస్థకు చేరుకున్నాయి. ఫలితంగా ప్రాజెక్టులో నీళ్లున్నా పొలాల్లోకి పారని దుస్థితి నెలకొంది. ఎర్రారం నుంచి కనిపించే కాలువలో నీరు కనిపించదు. ఎప్పుడూ పూడిక, గడ్డి కనిపిస్తాయి. అధికారులు ఏం చేస్తున్నారో తెలియడం లేదు. కరెంటు కోతల వల్ల పొలాలు ఎండిపోతున్నాయి. కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని అధికారులు తీయిస్తే వచ్చే నీటితో వ్యవసాయం చేసుకుంటాం. అధికారులు స్పందిస్తే రైతులకు సాయం చేసిన వారవుతారు. ఓ రైతుచివరి ఆయకట్టుకు నీరందని దుస్థితి ఎల్‌నినో ప్రభావం ఉన్నా ఇటీవల కురిసిన వర్షాలకు ప్రాజెక్టు నిండుకుండలా మారింది. జలాశయం నుంచి పంట పొలాలకు సాగు నీరు వదిలారు. మొదట్లో రైతుల్లో ఆశలు రేకెత్తించినా, ప్రస్తుతం చివరి ఆయకట్టుకు నీరందని దుస్థితి దాపురించింది. ప్రాజెక్టు కాలువల్లో పూడిక పేరుకుపోయి ఆనవాళ్లు కోల్పోతున్నాయి. ఎల్లారెడ్డి మండలం మల్కాపూర్ వద్ద కాలువ కల్వర్టు సైడ్ వాల్ కూలిపోయింది. దాదాపు అన్ని ఉప కాలువల్లోనూ తుమ్మచెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయని రైతులు వాపోతున్నారు. పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆయకట్టుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏటా ఎండాకాలంలో మరమ్మతు పనులు చేయాల్సి ఉన్నా, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాలువలకు మరమ్మతులు చేపట్టి చివరి ఆయకట్టు వరకు నీరందేలా చూడాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. పోచారం ప్రాజెక్టు కాలువల ద్వారానే పొలాలకు నీరు రావడం జరుగుతుంది. కాలువ మొత్తం గడ్డి, పిచ్చి మొక్కలు అధికంగా ఉండడం వల్ల నీటి సరఫరా సరిగ్గా జరగడం లేదు. తూములు శిథిలావస్థకు చేరుకున్నాయి. పిల్ల కాలువలోకి నీరు వెళితేనే మా పొలాల్లోకి నీరు వస్తాయి. అధికారులు కాలువను శుభ్రం చేయించాలి. లేదంటే మా పంటలు ఎండిపోతాయి. - రైతు అలుగు పారుతున్న పోచారం ప్రాజెక్టు ప్రమాదపుటంచున పోచారం ప్రాజెక్టు - జలాశయం పైనుంచి వరద నీటి ప్రవాహం

# భారతదేశంలో పర్యాటక రంగం చాలా అభివృద్ధి సాధించింది







- పరిడ విల్లిన మెదక్ సంస్కృతి వైభోగం
- 16 కళారూపాల తో ప్రపంచ పర్యాటక దినోత్సవ ర్యాలీ
- ప్రపంచానికి అన్నం పెట్టింది మెతుకు సీమ
- మెదక్ పర్యాటక కేంద్రాలను ప్రపంచానికి పరిచయం చేయాలి
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

మెదక్ జిల్లా ప్రతినిది (తెలంగాణ పత్రిక) 27 సెప్టెంబర్

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లాలో ఆదివారం 4000 మందితో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మెదక్ ఖిల్లా పై కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,మెదక్ మున్సిపల్ చైర్పర్సన్ కానుగు రాధిక లు జెండా ఊపి ప్రారంభించారు.

మెదక్ ఖిల్లా సందర్శనార్థం టికెట్ కౌంటర్ ను ప్రారంభించారు.

మెదక్ ఖిల్లా నుంచి వెస్లీ కళాశాల వరకు భారీ ఎత్తున ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో డప్పు, డోలు, తంబుర,చిందు,భాగవత,బోనాలు,బతుకమ్మ, గిరిజన లంబాడి, గీతా కార్మికులు ,కరాటే, ఎన్సిసి విద్యార్థులు ,ఒగ్గు తదితర తదితర కళాకారులు వారి వేషధారణ లో పాల్గొన్నారు. అనంతరం వెస్లీ కళాశాలలో పర్యాటక రంగ ఏవీ నీ వీక్షించారు. శాంతి సందేశానికి సూచికగా ఎంపీ,కలెక్టర్,అదనపు ఎస్పీ, మున్సిపల్ ఛైర్పర్సన్ తెల్లటి పావురాలను ఎగురవేసి, మెదక్ పర్యాటక రంగా అధికారిక వెబ్ సైట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. ప్రపంచానికి అన్నం పెట్టిన చరిత్ర మెతుకు సీమ మెదక్ అన్నారు. రాష్ట్రస్థాయిలో పర్యాటక రంగంలో మొదటి బహుమతి పొందిన కలెక్టర్ ప్రతిమా సింగ్ ను అభినందించారు. మోదీ నాయకత్వంలో భారతదేశంలో పర్యాటక రంగం చాలా అభివృద్ధి సాధించిందని ప్రపంచంలో ఉన్న 175 దేశాలు భారతదేశానికి పర్యాటక సంస్థలను సందర్శిస్తున్నారని అన్నారు. భారత్ టూరిజంలో చాలా ముందుకెళ్తుందని తెలిపారు. శని, ఆదివారాల్లో పర్యాటక ప్రేమికుల దృశ్య ట్రాఫిక్ నియంత్రించాలని సూచించారు. మెదక్ జిల్లా ప్రకృతి కాపాడాలన్నారు. ప్రకృతి, టూరిస్ట్ ప్రదేశాల్లో ప్లాస్టిక్ నిషేధించాలని సూచించారు. ప్లాస్టిక్ బదులుగా స్టీల్ వస్తువులను ఉపయోగించాలన్నారు. జిల్లా యంత్రాంగం పర్యాటక అభివృద్ధి కోసం జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు.పాలకులు,అధికారుల నిర్లక్ష్యం తో మెదక్ జిల్లా వెనకబడిందన్నారు.కలెక్టర్ ప్రతిమా సింగ్ వచ్చిన తర్వాత మెదక్ అభివృద్ధికి కొత్త ఊపొచ్చిందని ప్రశంసించారు.ఆదిలాబాద్, ములుగు జిల్లాలకు పోటీగా మెదక్ టూరిజం అభివృద్ధి చెందు తోందని తెలిపారు. పోచారం అభయారణ్యం, నర్సాపూర్ అర్బన్ పార్క్, ఏడుపాయల వనదుర్గ, మెదక్ చర్చి తదితర ప్రాంతాల మరింత అభివృద్ధి చేయాలన్నారు.

మెదక్ జిల్లాను ప్రత్యేక టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేసేందుకు కలెక్టర్ కృషి చేస్తుందన్నారు.

నర్సాపూర్ అడవుల అందాలను సినీ పరిశ్రమ కూడా గుర్తించిందన్నారు. పర్యాటక అభివృద్ధితో హోటళ్లు, టూరిస్ట్ గైడ్లు,ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతా యన్నారు.ప్రపంచ చిత్రపటంలో టూరిజం ర్యాంకింగ్ విషయంలో భారతదేశం 69వ స్థానంలో ఉండేదని, నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక టూరిజం విషయంలో 69 నుంచి 39వ స్థానానికి ఎదిగింద న్నారు. ప్రపంచ పర్యాటక పటంలో భారత్ స్థానం మెరుగుపడుతోందనీ వివరించారు. మెదక్ పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా దేశవ్యాప్తంగా ప్రచారం చేయాలని యువతకు పిలునిచ్చారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్థానిక భాష నేర్చుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

మన ప్రాంతంలో పుట్టిన మనమే మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.

కలెక్టర్ కలలు కంటున్న టూరిజం సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మన ఊరు.. మన ప్రాంతం.. మనమే రక్షించుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో చాలా చారిత్రక వారసత్వ , సాంస్కృతిక సంపద, కలిగి ఉందని , దానిని భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు. పర్యాటక సర్క్యూట్ గా చేసేందుకు 14 ప్రదేశాలను గుర్తించామన్నారు. మెదక్ జిల్లా పర్యాటక ప్రదేశాలను ప్రపంచ స్థాయి గుర్తింపు తేవడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జిల్లాలో టూరిజం అభివృద్ధి చెందితే స్థానిక ప్రజలకే ఉద్యోగ ఉపాధి మార్గాలు లభిస్తాయని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పి విక్రమ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లా చారిత్రక ప్రదేశాలను, వారసత్వ సంపదను భవిష్యత్ తరాల కోసం కాపాడుకోవాలన్నామెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో అనేక వారసత్వ సంపదను కలిగి ఉండడం జిల్లా ప్రజల అదృష్టం అన్నారు. వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చి మెదక్‌ను సందర్శించేలా ప్రజల సహకరించాల న్నారు.

ఈ సందర్భంగా పర్యాటక రంగంపై చదివిన కవిత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అనంతరం పర్యాటక దినోత్సవం సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మేమంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, జెడ్పి సీఈవో, జిల్లా టూరిజం అధికారి ఎల్లయ్య, మెదక్ ఆర్డీవో రమాదేవి , డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, స్పోర్ట్స్ ఆఫీసర్ రమేష్, మెదక్ మున్సిపల్ కమిషనర్ నవీన్, మెదక్ తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కళాకారుడు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఆదర్శనీయం

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 27





తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. సమాజంలోని అణగారిన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బాపూజీ చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవ మార్గాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యలయంలో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్ కొండ లక్ష్మణ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొండ లక్ష్మణ్ బాపు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కొండ లక్ష్మణ్ బాపు సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి సి సంక్షేమ శాఖ అధికారులు, కుల సంఘాల నాయకులు, క్యాంప్ ఆఫీస్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు
- సేవలను స్మరించుకున్న నాయకులు

ఆత్మకూరు: సెప్టెంబర్ 27,: (తెలంగాణ పత్రిక):



తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మశాలి సంఘం అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆత్మకూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు వెల్దె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, సంఘ నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, వార్డు సభ్యులు కొంపల్లి రవీందర్, తణుగుల సందీప్, గుర్రం ప్రశాంత్, పద్మశాలి సంఘం నాయకులు చిమ్మని దేవరాజు, అల్వాల రవి, మాచర్ల రవితేజ, రఘు, గుండె బోయిన శ్యామ్, సిరిపురం తిరుపతి, వెల్ద సుదర్శన్, రాజు, లక్ష్మణమూర్తి తోపాటు , సభ్యులు పాల్గొన్నారు.

## పాపన్నపేట చేనేత సహకార సంఘం అధ్యక్షులు కొడపాక విట్టల్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌కు తరలి వెళ్లిన పద్మశాలి సంఘం నాయకులు



పాపన్నపేట,సెప్టెంబర్ 27:(తెలంగాణ పత్రిక)

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని పురస్కరించుకుని హైద్రాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించే సమావేశానికి ఆదివారం పాపన్నపేట మండల కేంద్రం చేనేత సహకార సంఘం అధ్యక్షుడు కొడపాక విట్టల్ ఆధ్వర్యంలో పాపన్నపేట పద్మశాలి సంఘం నాయకులు తరలి వెళ్లారు.హైద్రాబాద్ తరలి వెళ్ళిన వారిలో పాపన్నపేట చేనేత సహకార సంఘం చైర్మన్ కొడపాక విట్టల్, ఉపాధ్యక్షులు పల్లె సంగమేశ్వర్,డైరెక్టర్లు దాసరి యాదయ్య, అచుకట్ల గురునాధం,పల్లె లక్ష్మణ్,పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు వళ్ళందేశి శ్రీనివాస్,పోల శ్రీనివాస్,పల్లె రాజు,బీకొంద సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## కాటన్ మిల్లు కార్మికురాలుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సిమెంటు అందజేత



కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక

ఎల్లికల్ గ్రామానికి చెందిన కాటన్ మిల్లు కార్మికురాలు నిర్మల ఇంటి నిర్మాణాన్ని కి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నందువలన ఇంటి పనులు మధ్యలో నిలిచిపోవడంతో ఈ విషయాన్ని కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే నిర్మల గారి ఇంటికి సిమెంటును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు కార్మిక సంఘం నాయకులు వెంకటేష్ వెంకటయ్య బాలస్వామి చందు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుక

పాలకుర్తి,సెప్టెంబర్ 27(తెలంగాణ పత్రిక):



తెలంగాణ వాది, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ మంత్రి స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా శాఖ గ్రంథాల యం పాలకుర్తి ఆధ్వర్యంలో జయంతి వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషిని, స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన పాత్రను, ప్రజా సేవలో ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు స్థానికులు పాల్గొని బాపూజీకి ఘన నివాళులు అర్పించారు.

## నత్త నడకన వల్మీడి బ్రిడ్జి పనులు

-వర్షం కురిస్తే పాలకుర్తి కొడకండ్ల రాకపోకలు బంద్

-పనులలో వేగం పెంచాలని స్థానికుల డిమాండ్

పాలకుర్తి,సెప్టెంబర్ 27(తెలంగాణ పత్రిక):



పాలకుర్తి,కొడకండ్ల ప్రధాన రహదారిపై వల్మిడి వద్ద చేపడుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులు, స్థానికులు బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు. ఇప్పటికే రహదారి పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులకు వర్షాకాలం మరిన్ని కష్టాలు తెచ్చే అవకాశం ఉంది. భారీ వర్షాలు కురిసి చెరువులు, వాగులు పొంగిపొర్లితే ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడవచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో ఈ మార్గం మూసుకుపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి బ్రిడ్జి పనుల్లో వేగం పెంచడంతో పాటు, వర్షాకాలంలో రాకపోకలకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణపత్రిక) సెప్టెంబర్, 27

భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాల పల్లి మంజునగర్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భూపాలపల్లి కలెక్టరేట్‌లో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి, భూపాలపల్లి రెవెన్యూ అధికారి, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పత్రిక కథనానికి స్పందన

- సమస్య తీరడంతో హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు, స్థానికులు



ముధోల్: 27సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)


తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు..!

కలెక్టర్ ఆదేశాలు బేఖాతారు అనే శీర్షికను ఈనెల 23వ తేదీన తెలంగాణ పత్రిక లో ప్రచురితమైన వార్తకు మండల అధికారి స్పందించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఈనెల 15 తేదీన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో పారిశుధ్యం లోపించడంతో మురుగునీటి గుంతను వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానిక ఎంపీడీవో లవ కుమార్ కు ఆదేశించారు. దీంతో కలెక్టర్ ఆదేశాలు బేఖాతారు శీర్షిక "తెలంగాణ పత్రిక "లో ప్రచురితం కావడంతో వెంటనే మండలాధికారి మురుగునీటి గుంతకు గ్రావెల్స్ వేసి మరమ్మతులు చేయించారు. పారిశుధ్య సమస్య తీరడంతో విద్యార్థులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## త్యాగం.. పోరాటం.. సేవకు ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ

-ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



పాలకుర్తి,సెప్టెంబర్ 27(తెలంగాణ పత్రిక):

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పాలకుర్తి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన స్థలంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగు శ్రీనివాస్ పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశ సేవ చేసిన బాపూజీ, అనంతరం తెలంగాణ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బీ.సి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మొగుళ్ళపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో, ఘనంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమం..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక):సెప్టెంబర్, 27

జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పిహెచ్ఎస్ మొగుళ్లపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయపాల్ రెడ్డి అధ్యక్షతన సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఇట్టి కార్యక్రమం కాలిన్స్ ఏరోస్పేస్ మరియు యూత్ ఫర్ సేవ వారి సహకారంతో, పిల్లల్లో సైన్స్‌పట్ల అభిరుచిని పెంపొందేలా కృషి చేయడం జరిగింది. యూత్ ఫర్ సేవా ప్రతినిధి పోల్నేని రామారావు మాట్లాడుతూ పిల్లలు మన దేశాన్ని సైన్స్ రంగంలో ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యా




యులు మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలను సమగ్రంగా పరిశీలించి సమస్యలకు తగు పరిష్కారాలను సూచించడమే నిజమైన వైజ్ఞానిక అభివృద్ధిగా పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, ఉప సర్పంచ్ ఎర్రబెల్లి



హిమబిందు కోటేశ్వరరావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎన్సిసి విద్యార్థులు ఎన్సిసి విద్యార్థులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పర్యాటక, చారిత్రక ప్రాంతాలపై ఉత్తమ రీల్స్ పోటీల గడువు పొడిగింపు

- ఈ నెల 30వ తేదీ వరకు రీల్స్ లింక్ ఈ కింది ఫోన్ నెంబర్ 9440239783కు వాట్స్ ఆప్ చేయాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్,27, తెలంగాణ పత్రిక.

జిల్లాలోని పర్యాటక, చారిత్రక ప్రాంతాలపై ఉత్తమ రీల్స్, వ్యూస్ పోటీల గడువు తేదీని పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ వద్ద ఉన్న ఫారెస్ట్ అర్బన్ పార్క్, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో ఉన్న వీటీఏడీఏ పార్క్, నాంపల్లి గుట్టకు సంబంధించిన ఉత్తమ రీల్స్, ఎక్కువ వ్యూస్ వచ్చే వారు ఈ నెల 30వ తేదీ వరకు పంపించాలని సూచించారు. ఫారెస్ట్ అర్బన్ పార్క్, గుడి చెరువు బండ్ పార్క్, నాంపల్లి గుట్టలో పచ్చదనం, సందర్శకుల సౌకర్యార్థం కల్పించిన మౌలిక సదుపాయాలు, అటవీ సంపదపై విస్తృత ప్రచారం కల్పించి, సందర్శకులు వచ్చేలా సామాజిక మాధ్యమాల వేదికగా రీల్స్ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల విశేషాలు అందరికీ తెలిసేలా సృజనాత్మకంగా రీల్స్ రూపొందించి, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందుతుందని తెలిపారు. ఈ పోటీల్లో అత్యుత్తమంగా రీల్స్ రూపొందించిన వారిలో మొదటి బహుమతి రూ. 15 వేలు, రెండో బహుమతి రూ. 10 వేలు, మూడో బహుమతి రూ. 5 వేల చొప్పున ప్రోత్సహకాలను అందజేస్తామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పైన పేర్కొన్న ప్రాంతాలపై



ఉత్తమ రీల్స్ రూపొందించి.. ఎక్కువ వ్యూస్ వచ్చిన రీల్స్ లింక్ ఈ కింది ఫోన్ నెంబర్ 9440239783కు వాట్స్ ఆప్ చేయగలరని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

## కొండా లక్ష్మన్ బాపూజీ ఆశయ సాధనకు కృషి

- మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల, సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక):

స్థానిక అంగడి బజార్‌లో తెలంగాణ ఉద్యమ యోధుడు స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మరియు డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య సమరంలోనే కాకుండా తెలంగాణ సాధన కోసం జరిగిన తొలి మలిదశ ఉద్యమాల్లోనూ కీలక పాత్ర పోషించిన మహోన్నత నాయకుడని అన్నారు. బడుగు బలహీన వర్గాలు పేద ప్రజల హక్కులు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బాపూజీ తన జీవితాన్ని ప్రజల కోసం ముఖ్యంగా వెనుకబడిన వర్గాల హక్కులు అభ్యున్నతి కోసం అంకితం చేశారని తెలిపారు. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలు పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. జగిత్యాల పట్టణములో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో సహకారం తో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనవూరి పవిత్రమహేష్ అడువాల జ్యోతిలక్ష్మణ్ కో-ఆప్షన్



వీరబత్తిని పద్మజ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ జగిత్యాల పట్టణ పద్మశాలి సేవ సంఘం అడహాక్ కమిటీ కన్వీనర్ బాలే చంద్రశేఖర్ కో కన్వీనర్ అనిల్ కుమార్ సింగం గంగాధర్ సింగం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు ప్రభుత్వం కృషి

- తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జగిత్యాల జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఆయన ఆశయాలు సేవలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా పరితపించిన తొలితరం ఉద్యమ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా రాయికల్ పట్టణంలో వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సమాజానికి కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలకు తగిన గుర్తింపు కల్పించే దిశగా చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హ్యాండ్ లూమ్ టెక్స్టైల్ యూనివర్శిటీ కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు ప్రకటించడం జరిగిందని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును ప్రభుత్వ కార్యక్రమాలు సంస్థల ద్వారా చిరస్థాయిగా నిలిపే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి కమిషనర్ మనోహర్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ వైస్ చైర్మన్ సౌజన్య శ్రీదర్ రెడ్డి మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హన్మండ్లు వైస్ చైర్మన్ రమాదేవి పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి రాజేశం కౌన్సిలర్ లు కో-ఆప్షన్ సభ్యులు సర్పంచులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

- జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా 111వ జయంతి వేడుకలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 27:(తెలంగాణ పత్రిక)

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ పితామహుడిగా పేరుగాంచిన కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ మూడు తరాల ఉద్యమకారుడిగా, ప్రజల ముద్దుబిడ్డగా కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, తెలంగాణ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ సాధన కోసం మంత్రి పదవికి సైతం రాజీనామా చేసి, పదవుల కంటే ప్రజల ఆకాంక్షలకే ప్రాధాన్యత ఇచ్చిన నిర్భయ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఆయన వంటి



మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు పడ్డాయని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించడం గర్వకారణమని, విద్యార్థులు, యువత ఆయన జీవిత చరిత్రను తెలుసుకొని ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి. మణిమృదుల, టేకులపల్లి గ్రంథపాలకులు నాగన్న, గ్రంథాలయ సిబ్బంది వినోద్, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జన వేడుకలు

**- పాపిరెడ్డి కాలనీలో స్పార్టన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబరు 27,(తెలంగాణ)**

విఘ్నాలను తొలగించి, శుభాలను ప్రసాదించే గణనాథునికి పాపిరెడ్డి కాలనీలో భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. స్పార్టన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుని నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణం మధ్య వైభవంగా సాగాయి. వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు,భజన, కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం గణనాథుని విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి గీతాలు, జైకారాలతో సందడి



చేశారు. గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా అంటూ భక్తులు నినదించగా, కాలనీ పరిసరాలు గణనాథుని నామస్మరణతో మార్మోగాయి. సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి, భక్తుల సమక్షంలో గణనాథునికి నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా స్పార్టన్ యూత్



సభ్యులు మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం గణనాథుని ఉత్సవాల ను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ కాలనీలో ఆధ్యాత్మికత, ఐక్యత, సేవాభావాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వేడుకలు విజయవంతం కావడానికి సహకరించిన కాలనీ ప్రజలకు, యువతకు వారు కృతజ్ఞతలు తెలిపారు..

# తెలంగాణ ఆత్మగౌరవం కొండా లక్ష్మణ్ బాపూజీ

**- సామాజిక న్యాయానికి ప్రతీక**

**- నంగునూరులో పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో జయంతి**

**నంగునూరు, సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక):**

తెలంగాణ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజా హక్కుల కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం పోరాడారని పద్మశాలి సమాజం నాయకులు కొనియాడారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, దాసరి రామలింగం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య సమరంలో పాల్గొని దేశ సేవకు అంకితమయ్యారని తెలిపారు. తెలంగాణ ప్రాంత అభివృద్ధి, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. తెలంగాణ సాధన కోసం బాపూజీ చేసిన పోరాటం, ప్రజా సమస్యల పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, విద్య, ఉపాధి రంగాల్లో రాణిస్తూ సమాజ అభ్యున్నతికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పద్మశాలి సమాజం అభివృద్ధికి ఐక్యత, పరస్పర సహకారం ఎంతో అవసరమని నాయకులు అన్నారు. బాపూజీ ఆశయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి



ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాదుల చంద్రశేఖర్, దాసరి రవి, కారపురి శ్రీనివాస్, బింగి రవీందర్, బొజ్జ మహేశ్, ఆనందాస్ విష్ణుమూర్తి, దాసరి మల్లేశం, కారంపూరి రామచంద్రం, ఆరగొండ శశి,పోతన వినోద్, దికొండ భాను, దాసరి వినయ్, దాసరి శేఖర్, వేముల ప్రశాంత్, గాజర్ల సిద్దు, దాసరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ విధానాన్ని వెంటనే సవరించాలి

**- నంగునూరులో 'మాల విద్యార్థి గర్జన' పోస్టర్ ఆవిష్కరణ**

**- విద్య, ఉద్యోగాల్లో అర్హులైన మాల విద్యార్థులకు న్యాయం చేయాలి**

**నంగునూరు, సెప్టెంబర్ 27(తెలంగాణ పత్రిక):**

విద్య, ఉద్యోగ నియామకాల్లో అమలవుతున్న రోస్టర్ విధానాన్ని సమగ్రంగా పునః సమీక్షించాలని మాల మహానాడునాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో 'మాల విద్యార్థి గర్జన' మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ వద్ద రోస్టర్ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ.. విద్య, ఉద్యోగ నియామకాల్లో అమలవుతున్న ప్రస్తుత రోస్టర్ విధానం వల్ల మాల విద్యార్థులు, నిరుద్యోగ యువతకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సమానంగా అందేలా నియామక ప్రక్రియలోని రోస్టర్ విధానాన్ని



ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి అవసరమైన సవరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 'మాల విద్యార్థి గర్జన' మహాసభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగ అవకాశాల్లో తమకు జరుగుతున్న అన్యాయాలను మహాసభ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అర్హులైన నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.మాల విద్యార్థులు, నిరుద్యోగ యువత తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు రావాలని నాయకులు కోరారు. రోస్టర్ విధానంపై సమగ్ర చర్చ జరిపి, సామాజిక న్యాయం, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నియామక విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రోస్టర్ వ్యతిరేక పోరాట సమితి జిల్లా



అధ్యక్షురాలు గీతాంజలి, నంగునూరు గ్రామ సర్పంచ్ సనాదుల బాల పోచయ్య, మాలమహానాడు నాయకులు శ్రవణ్, అల్లిబిల్లి నరసింహారావు, బడే రాజయ్య, రాగుల కనకయ్య, పులి రవి, రాగుల కృష్ణ, దాసరి రమేశ్, జెల్ల మహేందర్, దండు ఆనంద్, సాయి శ్యామ్, బడే అజయ్, రాకేశ్, ఈశ్వర చందు, కార్యదర్శి రాజు ఎస్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేశ్ నాస్తిక్, ఎంఎస్ఎస్ జిల్లా సభ్యులు శేఖర్, బుట్టి సాయి, వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు, మండల స్థాయి బాధ్యులు, యువకులు హాజరయ్యారు. 'మాల విద్యార్థి గర్జన' మహాసభకు విద్యార్థులు, నిరుద్యోగ యువత, సామాజిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఓటు హక్కు పరిరక్షణ కోసం నేడు కాంగ్రెస్ పోరుబాటను విజయవంతం చెయ్యాలి

**- సర్ ప్రక్రియ, ఎన్నికల సంఘం తీరుపై నిరసన**

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్**

**కామారెడ్డి ,సెప్టెంబర్ 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు ఉదయం 10:30 గంటలకు టీపీసీసీ ఆదేశాల మేరకు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పోరుబాట నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అంకన్న గారి నాగరాజ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. "ఓట్ల చోరీ" వ్యవహారంలో సి ఈసీ జ్ఞానేష్ కుమార్ వ్యవస్థ వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ, ఆయన రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. నిరసన కార్యక్రమంలో భాగంగా సి ఈ సి శ్రీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణకు పాటుపడాలన్నదే కాంగ్రెస్ ఉద్దేశం అన్నారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా ఎన్నికల ప్రక్రియపై ప్రజాస్వామ్యబద్ధమైన నిరసన వ్యక్తం చెయ్యడం జరుగుతుంధన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం



చేయాలని ఆయన కోరారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**- మహనీయుల ఆశయాలను కొనసాగించాలి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్**



**జగిత్యాల, సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్. పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ ఉద్యమ నాయకుడు స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నిజాం పాలనలో వందేమాతరం పాడితే శిక్షించే రోజుల్లో బాధితుల తరుపున లాయర్ గా వాధించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన యోధుడు అని కొనియాడారు. బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి సైతం స్వచ్ఛందంగా రాజీనామా చేసిన తెలంగాణ వాది అని తన చివరి శ్వాస వరకు తెలంగాణ కోసమే పోరాటం చేసిన ఉద్యమకారుడు అని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించినప్పుడే మనం అయనకిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారి జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ స్పూర్తి ప్రధాత కొండ లక్ష్మణ్ జయంతి వేడుకలు



**జగిత్యాల, సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో మహ నీయుడు తెలంగాణ ఉద్యమ స్పూర్తి ప్రధాత కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ఉప సర్పంచ్ ఆగునూరి గంగరాజం కొక్కుల గణేష్ బొమ్మకంటి గంగాధర్ కూర్మ తిరుపతి దీకొండ గంగుబాయి సంకోజి శారద శేఖర్ మాజీ ఎంపిటిసి కర్నే భూమ రెడ్డి పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిన్నంశెట్టి సదానందం ఉపాధ్యకుడు రాజన్న కోశాధికారి రమేష్ పద్మశాలి సంఘం సభ్యులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు ఘనంగా నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ భావజలాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- ఘనంగా అంబేద్కర్ స్మరణ కార్యక్రమం**



**జగిత్యాల, సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక):**

దళిత బహుజన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాలని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందించాలని వివిధ అంబేద్కర్ దళిత బహుజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ డిక్కీ కన్వీనర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుంకరపల్లి అశోక్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ వివిధ దళిత బహుజన వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు రిజర్వేషన్లు సంక్షేమ ప్రయోజనాలు అర్హులైన వారికి అందించేందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి జేఏసి రాష్ట్ర కార్యదర్శి పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కంటే అంజయ్య చంద్రశేఖర్ మారం వీరయ్య సిద్ధాంతి శ్రీనివాస్ క్యాతం మహేందర్ కంది శివకుమార్ మేనేని రవిందర్ రావు ఆనంతుల కాంతరావు చిత్తారి ప్రభాకర్ గిద్దె శంకర్ సంకె మహేష్ దుమాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శనం చేసుకున్న హైకోర్టు న్యాయమూర్తి ఈ.వి వేణుగోపాల్

– సినీ నటుడు వరుణ్ తేజ్




జగిత్యాల, సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఈ.వి వేణు గోపాల్ మరియు ప్రముఖ సినీ నటుడు వరుణ్ తేజ్ స్వామి వారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి అంజనా రెడ్డి వారికి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు శేషవస్త్రాన్ని అందజేశారు. అనంతరం సినీ నటుడు వరుణ్ తేజ్ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమంలో సర్పంచ్

తెలంగాణ పత్రిక ఓదెల సెప్టెంబర్ 27



ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో "అమ్మకు అక్షరమాల" కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల ఎస్ హెచ్ జి సభ్యులకు నిర్వహించిన పరీక్ష కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజుయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరీక్ష నిర్వహణను పరిశీలించి, మహిళలు విద్యపై ఆసక్తి చూపడం అభినందనీయ మని సర్పంచ్ తెలిపారు. మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యురాలు నూనె పద్మ, సంధ్య, వివోలు, స్వయం సహాయక సంఘాల ఎస్ హెచ్ జి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా బి జే వై యం ఉపాధ్యక్షునిగా సుంకరి సతీష్ నియామకం...

పాపన్నపేట, సెప్టెంబర్ 27:(తెలంగాణ పత్రిక)



భారతీయ జనతా పార్టీ యువమోర్చా మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పాపన్న పేట మండలం కేంద్రానికి చెందిన సుంకరి సతీష్ గారిని నియమించారు. భారతీయ జనతా పార్టీ మెదక్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ గారు యువమోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నియమి ంచారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రెండవసారి జిల్లా బాధ్యత ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ.. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## దోమకొండలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



కామారెడ్డి, సెప్టెంబర్ 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోనిశ్రీ మార్కండేయ మందిరంలో శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అస్థానిక సర్పంచ్ ఐ రేణి నరసయ్య మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని నేటి యువత బాపూజీ ఆశయాలను నిలబెట్టాలని ఆయన యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ బొమ్మ ర శ్రీనివాస్ ,చేనేత సహకార సంఘం చైర్మన్ బత్తిని సిద్ధ రాములు, పద్మశాలి సంఘం ప్రతినిధులు చేనేత సహకార సంఘం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాగో యువ జాగో భారత్'లో నమోదు చేయండి

- సెప్టెంబర్ 30లోపు ఉచిత నమోదుకు అవకాశం
- తొమ్మిది నుంచి 12వ తరగతి విద్యార్థులకు జాతీయ స్థాయి పోటీలులి
- పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను భాగస్వాములను చేయాలి
- డీఆర్పీ రాదారి నాగరాజు

నంగునూరు, సెప్టెంబర్ 27(తెలంగాణ పత్రిక):



విద్యార్థుల్లో భారతీయ నాగరికత, సాంస్కృతిక వారసత్వం, రాజ్యాంగపరమైన బాధ్యతలు, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు, జాతి నిర్మాణంలో భాగస్వామ్యం వంటి వాటిపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ (సీసీఆర్టీ), న్యూఢిల్లీ, రామకృష్ణ మఠం–బేలూరు శాఖకు చెందిన అద్వైత ఆశ్రమం సంయుక్త ఆధ్వర్యంలో 'జాగో యువ–జాగో భారత్' కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట జిల్లాకు చెందిన డీఆర్పీ రాదారి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశంలోని 28 రాష్ట్రాలు,8 కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. తొమ్మిదవ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, నాగరికత, రాజ్యాంగ బాధ్యతలు, సాంస్కృతిక వారసత్వం, నైతిక నాయకత్వం, దేశ నిర్మాణంలో యువత పాత్ర వంటి అంశాల పై అవగాహన పెంపొందించేందుకు వివిధ పోటీలు నిర్వహిస్తారని చెప్పారు.నమోదు చేసుకున్న పాఠశాలలు, కళాశాలలకు 'స్వామి వివేకానంద – జాతికి అతని పిలుపు', 'స్వామి వివేకానంద సంక్షిప్త జీవిత చరిత్ర' అనే రెండు పుస్తకాలను పీడీఎఫ్ రూపంలో అందజేస్తారని తెలిపారు. వాటిని అధ్యయనం చేసిన విద్యార్థులకు రీల్స్ లేదా లఘు వీడియోలు, చిత్ర లేఖనం, వ్యాస రచన, వక్తృత్వం, నాటక ప్రదర్శన తదితర అంశాల్లో పోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు తమ విద్యా సంస్థలను అధికారిక పోర్టల్లో నమోదు చేయాలని చెప్పారు. సాధ్యమైనంత ఎక్కువ మంది విద్యార్థులను పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో డిజిటల్ సర్టిఫికెట్లు అందజేస్తారని తెలిపారు. విద్యార్థుల వ్యక్తిగత ఈమెయిల్ చిరునామాలకు లేదా సంబంధిత విద్యాసంస్థల ఈమెయిల్‌కు సర్టిఫికెట్లు పంపనున్నట్లు వివరించారు. పాఠశాలలు, కళాశాలలు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సెప్టెంబర్ 30వ తేదీలోపు ఉచితంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. అధికారిక వెబ్‌సైట్:https://www.jyjb.in లో నమోదు చేసుకోవాలని తెలిపారు. నేరుగా నమోదు చేసుకునే లింక్:https://www.jyjb.in/register ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. పాఠశాల స్థాయి పోటీలను నవంబర్ 15 వ తేదీ లోపు, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలను డిసెంబర్ 2026లోపు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో విజేతలకు 2027 జనవరి 12వ తేదీన జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా బహుమతులు, సర్టిఫికెట్లు అందిస్తారని తెలిపారు. విద్యార్థుల్లో దేశభక్తి, సంస్కృతి, విలువలు, బాధ్యతాయుత పౌరసత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఈ కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను జాతీయ స్థాయిలో చాటుకోవాలని పిలుపునిచ్చారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

- కామారెడ్డి అదనపు కలెక్టర్ ఎన్.వై.గిరి

కామారెడ్డి, సెప్టెంబర్ 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని సి.ఎస్.చర్చి ఎదుట ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్.వై.గిరి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్.వై.గిరిమాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజా నాయకుడిగా ఆయన ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోదావరి స్వామి, బీసీ వెల్ఫేర్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. బహుజన సమాజ నేతలు కొత్తపల్లి మల్లయ్య, క్యాతం సిద్దిరాములు, బీసీ సంఘ నాయకులు శివరాములు, శంకర్, రాజయ్య, నాగరాజు, శ్రీనివాస్, పద్మశాలి సంఘం



జిల్లా అధ్యక్షులు సరిగాద లక్ష్మీ నర్సయ్య, పట్టణ అధ్యక్షులు సబ్బని కృష్ణ హరి, స్వామి, రాజయ్య, నర్సయ్య, చక్రధర్, నరేష్, పవన్, సునీత, స్వామి, విజయశాంతి, కృష్ణ ప్రసాద్, శాంతయ్య, శ్రీకర్ తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించారు.

# మోసంతో రెడ్ క్రాస్ ఎన్నికల్లో గెలుపు

- సేవ చేయని వారికి పదవులు ఎందుకు
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు డాక్టర్ ఎన్ బాలు

కామారెడ్డి ,సెప్టెంబర్ 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా లో శనివారం జరిగిన రెడ్ క్రాస్ ఎన్నికల్లో మోసం చేసి పదవులను పొందడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ఆరోపించారు. ఎన్నికల్లో పోటీ చేస్తే సుమారుగా 10 లక్షల రూపాయల రెడ్ క్రాస్ డబ్బులు వృధా అవుతాయని, ఆ డబ్బును సమాజం కోసం ఖర్చు చేయాలనే మంచి ఉద్దేశంతో పదిమంది సభ్యులు నామినేషన్లను ఉపసంహరించడం జరిగిందని,చైర్మన్ గా అవకాశం కల్పించమని ముక్కెర సంజీవరెడ్డి (పిట్లం) అభ్యర్థించడంతో ఏకగ్రీవం కావడానికి అవకాశం ఇస్తే,వైస్ చైర్మన్ పదవికి అవకాశం ఇస్తానని చెప్పి ఇవ్వకుండా మోసం చేసి, అందుబాటులో ఉండని వ్యక్తులకు,ప్రభుత్వ ఉద్యోగులకు, స్థానికేతరులకు రెడ్ క్రాస్ జిల్లా పదవులు ఇవ్వడం జరిగిందని అన్నారు.ఏ రోజు కూడా రక్తదానం చేయని వారు,రక్తదానం చేయడానికి అర్హత లేని వారు,ఆపదలో ఉన్నవారికి సహాయం చేయని వారికి పదవులు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కేవలం డబ్బున్న వారికి, ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నవారికి సేవ చేయని వారికి ఉన్నత పదవులు ఇచ్చి సమాజానికి అన్యాయం చేయడం జరిగిందని అన్నారు.పని చేయని వారికి పదవులు ఇచ్చి సమాజానికి తప్పుడు సందేశాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. రెడ్ క్రాస్ ఒక స్వచ్ఛంద సేవా సంస్థ అని సమాజానికి నిరంతరం అందుబాటులో ఉండే వ్యక్తులు,ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందజేసే వ్యక్తులు ఉంటే సంస్థకు ఉన్న గౌరవం పెరుగుతుందే తప్ప పదవులు పొంది ఏ రోజు కూడా సహాయం చేయకుండా ఉండే వారికి పదవుల వలన ఎలాంటి ఉపయోగం ఉండదని అన్నారు.పదవులు ఉన్న ఉన్న లేకున్నా తల సేమియా చిన్నారుల కోసం,ఆపదలో ఉన్న వారి కోసం సకాలంలో రక్తాన్ని అందజేయడానికి కృషి చేస్తానని అన్నారు. వ్యక్తిగతంగా 84సార్లు రక్తదానం చేయడమే కాకుండా తలసేమియా బాధిత చిన్నారులకు 5వేల



యూనిట్ల రక్తాన్ని, రాష్ట్రవ్యాప్తంగా వందలాది రక్తదాన శిబిరాలను, ఆపదలో ఉన్న వారికి నిరంతరం రక్తదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్న నాకు కాకుండా జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉండని ప్రభుత్వ ఉద్యోగులకు వైస్ చైర్మన్,ట్రెజరర్ పోస్టులు ఇవ్వడం వలన ప్రజలకు ఏ విధంగా న్యాయం జరగదని అన్నారు.

## ముదిరాజ్‌ల సమస్యల పై నీలం మధుతో చర్చ

- అధికార పార్టీలో తగిన ప్రాధాన్యం కల్పించాలని వినతి

ఆత్మకూరు: సెప్టెంబర్ 27, (తెలంగాణ పత్రిక):

ముదిరాజ్‌ల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నీరుకుళ్ల ముదిరాజ్ నాయకులు ముదిరాజ్ రాష్ట్ర నాయకుడు, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మండల, గ్రామస్థాయి పదవుల్లో ముదిరాజ్‌లకు తగిన ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ముఖ్యంగా ఆత్మకూరు మండలంలో వెనుకబడిన ముదిరాజ్‌లకు పార్టీ పెద్దలతో మాట్లాడి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముదిరాజ్‌లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని తెలిపారు. నీరుకుళ్ల ముదిరాజ్‌ల ఐక్యతను



అభినందిస్తూ మెపా ఆధ్వర్యంలో చేపడుతున్న ఐక్య ఉద్యమాలు, సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉడుత మహేందర్, సర్పంచ్ అభ్యర్థి నీలం రాజు, యువ నాయకులు నీలం పవన్, మనగాని మల్లికార్జున్, ఉడుత మాధవ్, వెలుపుల సుధాకర్, అర్షం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘాల చైర్మన్‌లను సన్మానించిన ఈరవత్రి అనిల్

కామారెడ్డి, సెప్టెంబర్ 27 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 111వ జయంతి పురస్కరించుకొని అధికారికంగా హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ,కార్మికశాఖ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారుడు,వి హనుమంతరావు,మైనింగ్ శాఖ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, వీవర్స్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు వెంకటరమణ, వీవర్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ జక్కని అనిత, పద్మశాలి కార్పోరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్ ముఖ్య అతిథులుగా మరియు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వివిధ సొసైటీ చైర్మన్లు కార్యక్రమానికి వచ్చారు. వక్తలు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను కొనియాడుతూ ఆయన స్వాతంత్ర సమరయోధుడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తొలి మలి ఉద్యమాలలో పాల్గొన్నారు సహకార సంఘాల నిర్మాణ కర్త అని కొనియాడారు. ఆయన చివరి క్షణాలవరకు ఉద్యమాలలో పాల్గొని సమాజ సేవకు అంకిత మయ్యారు. బాపూజీ ని తెలంగాణ జాతిపితాగా అధికారకంగా ప్రకటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా రవీంద్రభారతిలో తన జీవిత చరిత్రను ఒక మినీ ఫిలిం 20 నిమిషాలు వీడియోను చూపించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన సహకార సంఘాల చైర్మన్లను ఘనంగా చేనేత వస్త్రాలతో సన్మానించారు.



చైర్మన్ల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొస్తామని తెలిపారు అందులో భాగంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ సహకార సంఘం చైర్మన్ చెన్నా రవికుమార్, దోమకొండ సహకార సంఘం చైర్మన్ బత్తిని సిద్ధరాములు బీబీపేట్ సహకార సంఘం చైర్మన్ అల్వాల శ్రీనివాస్ గార్లను ఘనంగా సన్మానించారు.

# డ్వాక్రా మహిళాలకు అక్షరస్యత పై పరీక్ష





కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27.

కోటగిరి ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయంలో, డ్వాక్రా మహిళ భవనాలలో సేర్ప్ సిఓ ఆదేశాలు మేరకు “అమ్మకు అక్షరమాల” కార్యక్రమంలో భాగంగా డాక్రా మహిళా సంఘ సభ్యులకు పరీక్షలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచులు ముఖ్య అతిథులుగా పాల్గొని డ్వాక్రా సంఘ సభ్యులకు ప్రశ్నాపత్రాలను అందజేసి నిరక్షరాస్యతను రూపుమాపి అక్షరాస్యత సాధించి డ్వాక్రా మహిళలందరూ ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఏపీఎం భాస్కర్ మాట్లాడుతూ..... కోటగిరి లోని 714 మంది డ్వాక్రా మహిళల పరీక్షలు రాయగా, పోతంగల్ మండలంలోని 740 మహిళలు పరీక్షలు రాయడం జరిగిందన్నారు.డాక్రా మహిళా సంఘ సభ్యులకు డ్వాక్రా సంఘంలో లావాదేవులపై అవగాహన కలిగి ఉండుటకు వారి పాస్ బుక్ లోని జమ ఖర్చుల వివరాలు తెలుసుకొనుటకు ఈ పరీక్షలు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూర్ సర్పంచ్ చెన్నూరు రామిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు గ్రామ వివో అధ్యక్షురాలు సీసీలు, ఎం.ఎస్.ఏ. వివోఏలు డాక్రా మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామ రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన 137 వ సర్వసభ సమావేశం





-కాళేశ్వరం నీరు వచ్చినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరిన పెద్దపెల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయరమణా రావు.

ఎలిగేడు, సెప్టెంబర్27, (తెలంగాణ పత్రిక):-

ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 137వ సర్వ సభ సమావేశం మండల కేంద్రంలోని మధుర ఫంక్షన్ హాల్ లో అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినారు. దీనికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పాల్గొని నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను అభినందించారు. ఈ ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి మొట్టమొదటి అధ్యక్షుడిగా నిర్వహించినదే మా తాతగారేనని గుర్తు చేసుకున్నారు. ఖరీఫ్ లో అవసరాల మేరకు రెండు తడులకు ఎస్సారెస్పీ నీరు అందించి పంటలను కాపాడుతామని హామీ ఇచ్చారు. రైతులు ఆరు తడి పంటల దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా రైతులను కోరారు. టిఆర్ఎస్ నేతల ఆస్తులు బయటపడుతుంటే ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు. బినామీ పేర్లతో కేసీఆర్ కుటుంబానికి ఇంకా ఎన్ని వేల కోట్లు ఆస్తులు ఉన్నాయో తెలియని పరిస్థితి ఉందని ఈ సందర్భంగా అన్నారు. కాళేశ్వరం నీళ్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చుక్క కూడా రాలేదని కాళేశ్వరం నీరు వచ్చినట్లు నిరూపిస్తే ముక్కు మేలకు రాస్తానని సవాల్ చేశారు. అనంతరం సహకార సంఘం పరిధిలోని గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ సంఘాన్ని ఇంకా బలోపేతం చేయాలను కోరుతూ రాములపల్లి సర్పంచ్ సిద్ది తిరుపతి మాట్లాడుతూ మా గ్రామ రైతులు వ్యవసాయ ఎరువుల కొరకు డిఏపి, యూరియా, పొటాష్ లాంటి ఎరువుల కొరకు వేరే గ్రామాల వరకు వెళ్లాల్సి వస్తుందని కావున మా గ్రామంలో వ్యవసాయ గోదాము నిర్మించాలని నూతన పాలకవర్గాన్ని, ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, సింగిల్ విండో చైర్మన్ సామ రాజేశ్వర్ రెడ్డి, డైరెక్టర్లు, అమ్ముల రమేష్, సూరశెట్టి శ్రీధర్, నరహరి మోహన్ రెడ్డి, గోదాల వెంకటరెడ్డి, వెంకటేశ్వరరావు, రాముడి సరోజన, కోతిరెడ్డి సంధ్య, అమ్ముల రాజు, మంద లక్ష్మణ్, ముంజ ముత్యాలు, ముంజం కళావతి, కుర్ర పోసాలు, కార్యాలయం సిబ్బంది సీఈవో విక్రమ్, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

# నలభై ఏళ్ల తర్వాత ఒక్కచోట కలిసిన కామారెడ్డి డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు

కామారెడ్డి, సెప్టెంబర్ 27,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిపట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం సందడి నెలకొంది. 1982-85 బ్యాచ్‌కు చెందిన ఫిషరీస్, ఫారెస్ట్ కోర్సుల పూర్వ విద్యార్థులు 40 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకున్నారు. మినీ అల్యూమినీ పేరుతో ఏర్పాటు చేసిన ఆత్మీయ కలయికలో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని, కళాశాల రోజుల ముచ్చట్లను గుర్తు చేసుకున్నారు. ఈ బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ప్రస్తుతం పోలీస్, రెవెన్యూ, ఫారెస్ట్, వ్యాపార, ఐటీ రంగాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. మరికొందరు ఉద్యోగ విరమణ పొందగా, పలువురు విదేశాల్లో స్థిరపడ్డారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి, సైంటిస్టు పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ 40 ఏళ్ల తర్వాత తాము చదువుకున్న కళాశాలలో కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తాము చదువుకున్న కళాశాల అభివృద్ధికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందించి, కళాశాల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు.

## చరిత్రకు ఊపిరి పోద్దాం.. కట్టడాలను సంరక్షిద్దాం!

- రాణి శంకరమ్మ చరిత్రకు నిలయమైన బురుజు వద్ద పర్యాటక దినోత్సవం



పాపన్నపేట, సెప్టెంబర్ 27:(తెలంగాణ పత్రిక)

చారిత్రక కట్టడాలు మన సంస్కృతి,వారసత్వానికి ప్రతీకలని, వాటిని కాపాడుకోవడం కేవలం అధికారుల బాధ్యతే కాదని, ప్రజలందరూ బాగస్వాములై సంరక్షించాల్సిన అవసరం ఉందని ఎంపీడీఓ విష్ణువర్ధన్,సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పాపన్నపేటలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాణి శంకరమ్మ చరిత్రకు నిలయంగా ఉన్న బురుజు వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి చారిత్రక కట్టడం, రాణి శంకరమ్మ పాలనా వైభవాన్ని గుర్తు చేసుకున్నారు. రాణిశంకరమ్మ పాలనకు, ఆనాటి చారిత్రక ఘట్టాలకు సాక్ష్యాలుగా నిలిచిన కట్టడాలను భావితరాలకు అందాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు పేర్కొన్నారు. కాలక్రమంలో చారిత్రక ఆనవాళ్లు శిథిలావస్థకు చేరకుండా వాటి పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాపన్నపేట ప్రాంతంలో ఉన్న చారిత్రక ప్రదేశాలకు విస్తృత ప్రచారం కల్పించి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తే స్థానిక ప్రాంతానికి మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. యువత చారిత్రక వారసత్వం పై అవగాహన పెంచుకుని, కట్టడాల సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ గౌడ్, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి నయీమ్, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బసవ గణేష్ యూత్ మండపం వినాయకుడు నిమజ్జనానికి వెళ్లనివ్వకుండా రోడ్డు పై కుర్చీలు వేసుకుని అడ్డంగా కూర్చున్న నాయకుల పై చర్యలు తీసుకోవాలి.

- బసవ గణేష్ యూత్ మండపం నిర్వాకులు ఆరోపణ:

రేగోడు , తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27:

బసవ గణేష్ యూత్ మండపం వినాయకుడు శుక్రవారం రాత్రి నిమజ్జనానికి బయలుదేరుతుండగా అదే రోజు రాత్రి కొందరు నాయకులు బసవ గణేష్ యూత్ మండపం వినాయకుడు నిమజ్జనానికి వెళ్ళనివ్వకుండా కొందరు నాయకులు వినాయకుని ముందర రోడ్డుపై కుర్చీ లు వేసుకుని అడ్డంగా కూర్చున్నారు, దీంతో బసవ గణేష్ యూత్ నిర్వాహకులు ఏం చేయాలో తెలవక అలాగే వినాయకుని ఆపుకున్నారు, నాయకులు మాత్రం తమతో గొడవ చేసుకొనేందుకు కూర్చున్నట్లు అనిపించిందని బసవ గణేష్ యూత్ మండపం నిర్వాకులు ఆలస్యంగా విలేకరులకు ఒక ప్రకటన లో తెలిపారు, పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాల్సిన సమయంలో అడ్డుగా కూర్చోవడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## చుక్కల్లో డిండి యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే



కామారెడ్డి, సెప్టెంబర్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాజుక్కల్ మండలం దోస్త్‌పల్లి నుంచి నానిఝం (రత్నగిరి) వరకు చేపట్టిన డిండి యాత్రను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఆదివారం ప్రారంభించి యాత్రలో పాల్గొన్నారు. గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలనే సందేశంతో నరేంద్ర మహారాజ్ భక్తులు నిర్వహిస్తున్న ఈ యాత్రలో ఎమ్మెల్యే మొక్కలు నాటి, పచ్చదనం పెంపొందించాల్సిన ఆవశ్యకతను చాటి చెప్పారు. భక్తి విశ్వాసాలతో పాటు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న ఈ డిండి యాత్ర విజయవంతంగా కొనసాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## నేడు మండల స్థాయి ప్రత్యేక సమావేశం

ముధోల్: 27సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ముధోల్ ఎంపీడీవో లవ కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 2:30 గంటలకు మండల ప్రత్యేక అధికారి లక్ష్మణ్ అధ్యక్షతనలో ఈ సమావేశం జరుగుతుందన్నారు. మండల స్థాయి సమావేశానికి ప్రజాప్రతి నిధులు, సర్పంచ్‌లు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## తైక్వాండోతో ఆత్మరక్షణతో పాటు క్రమశిక్షణ




తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 27.

యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణంలోని వరల్డ్ తైక్వాండో అకాడమీలో రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడ్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలో సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి, గ్రాండ్ మాస్టర్ గుర్రం కృష్ణ బెల్టులు, ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో తైక్వాండో క్రీడ ద్వారా ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యం, క్రమశిక్షణ అలవడుతాయని తెలిపారు. అలాగే విద్య, ఉద్యోగ రంగాల్లో స్పోర్ట్స్ కోటా ద్వారా ఉన్నత అవకాశాలను పొందేందుకు తైక్వాండో క్రీడ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మాస్టర్స్ మల్లేశం, శివ ప్రసాద్, రాధా, అక్షర, భరత్ కుమార్‌తో పాటు క్రీడాకారుల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఆర్చరీ సెలక్షన్స్

-అభినందించిన జిల్లా అర్చరి అసోసియేషన్ ప్రతినిధులు



కామారెడ్డి,సెప్టెంబర్ 27,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బాన్సువాడ జెడ్పిహెచ్ఎస్ తిర్మలాపూర్ క్యాంప్‌లో ఉమ్మడి నిజామాబాద్--కామారెడ్డి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఆర్చరీ సెలక్షన్స్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సెలక్షన్స్‌లో ఇండియన్ రౌండ్, రికర్వ్ రౌండ్ విభాగాల్లో దోమకొండకు చెందిన బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

యు/14 ఇండియన్ రౌండ్ -- బాలికలు
4వ స్థానం -- జె. శ్రీజ
( జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్, దోమకొండ)
యు/14 ఇండియన్ రౌండ్ -- బాలురు
2వ స్థానం -- హెచ్. గ్రిష్మంత్
( జడ్పీహెచ్ఎస్ బాయ్స్, దోమకొండ)
3వ స్థానం -- సిహెచ్ . అశ్వష్
(అభ్యుదయ పాఠశాల, దోమకొండ)
యు/17 ఇండియన్ రౌండ్ -- బాలికలు
3వ స్థానం -- యాన్ . ప్రీతి
ఎంజీపీ, జంగంపల్లి) యు/17 ఇండియన్ రౌండ్ -- బాలురు
3వ స్థానం -- ఎస్.కె . రెహాన్
(అభ్యుదయ పాఠశాల, దోమకొండ) యు/14 రికర్వ్ రౌండ్ -- బాలికలు
2వ స్థానం -- ఎస్ . పూర్ణమై
( జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్, దోమకొండ)
3వ స్థానం -- ఎస్ . నైతిక
( జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్, దోమకొండ) యు/17 రికర్వ్ రౌండ్ -- బాలికలు
1వ స్థానం -- బి. ఇందు
( ఎం జీపీ, జంగంపల్లి)
2వ స్థానం -- పి. నక్షత్ర
( జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్, దోమకొండ)
యు/17 రికర్వ్ రౌండ్ -- బాలురు
1వ స్థానం -- ఎస్ . స్నేహిత్
( జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్, దోమకొండ)
2వ స్థానం నిషిత్ కుమార్
(అభ్యుదయ పాఠశాల, దోమకొండ)

ఈ సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులు హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఆర్చరీ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు టీ. తిరుమల్ గౌడ్, కార్యదర్శి కు. మోహన్ రెడ్డి, కోశాధికారి కే. గంగాధర్, కోచ్ ప్రతాప్ దాస్, అలాగే దోమకొండ ఫోర్ట్ విలేజ్ డిపార్ట్‌మెంట్ ట్రస్ట్ ప్రతినిధి అనిల్ కామినేని ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# వేల్పుగొండలో ప్రపంచ పర్యాటక దినోత్సవం

టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27

టేక్మాల్ :- ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో వేల్పుగొండలొ తుంబురేశ్వర స్వామి ఆలయనికి ప్రత్యేక ప్రాధాన్యత లభించింది. ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టేక్మాల్ మండల ఎంపీడీవో ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక గ్రామపంచాయతీ వద్ద గ్రామ మహిళలు మండల వెలుగు సంఘం సభ్యులు మరియు అంగన్వాడి సిబ్బందిచే బతుకమ్మలు బోనాలను తుంబురేశ్వర స్వామి ఆలయం వరకు డప్పు చప్పులతో డీజే పాటలతో పలు నృత్యలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. తుంబురేశ్వర స్వామివారికి ప్రధాన అర్చకులు అరుణ్ శర్మ వేద బ్రాహ్మణ పండితులచే పూలాభిషేకం మహా రుద్రాభిషేకం చేశారు.అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో, చిన్నారులు మహిళలు బతుకమ్మ ఆటలు ఆడుతూ కోలాటాలతో నృత్య ప్రదర్శన చేశారు. ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం పలువురు పెద్దలు మాట్లాడుతూ... తుంబురీశ్వర స్వామి ఆలయ కట్టడాన్ని చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక విశేషాలను అధికారులకు వివరించారు. ముఖ్యంగా వేల్పుగొండలొ అతి ప్రాచీనమైన కాకతీయుల కాలంనాటి చారిత్రాత్మిక విషయాలను,వారసత్వ ప్రాధాన్యతతో పర్యాటక స్థలంగా ఆకర్షణగా అభివృద్ధి చెందేందుకు ఉన్న అవకాశాలను వివరించారు. చరిత్ర, వారసత్వం, సంస్కృతిపై పరిశోధన చేస్తూ వాటిని ప్రజలలో చైతన్యం చేస్తున్న మెతుకు సీమ వైభవం నిర్వహకులు బుర్ర సంతోష్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూ... ఇంతటి ప్రాచీనమైన అతి పురాతనమైన శిల్పకళా సంపద మెదక్ జిల్లాలో మన టేక్మాల్ మండలంలోని వేల్పుగొండ గ్రామంలో ఉండడం విశేషమని అన్నారు ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా చేసేందుకుగాను త్వరలో మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది సహకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ నిరుడిదాసు, ఉప సర్పంచ్ ఎంపీ సుధాకర్,ఎంపిఓ రియాజుద్దీన్, ఐసిడిఎస్ అల్లాదుర్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ పద్మలత, ఎల్లుపేట సెక్టార్ సూపర్వైజర్, నిహారిక,ఏపీఎం గోపాల్, ఏపీఓ పౌలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ ధూప దీప నైవేద్య రాష్ట్ర అర్చక సంఘం







ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్ శర్మ, సభ్యులు గిరిధర్ శర్మ, సంతోష్ కుమార్ శర్మ, అంగన్వాడి సిబ్బంది, వెలుగు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు,గ్రామ పెద్దలు, పలు యువజన సంఘాల నాయకులు గ్రామ యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్‌లో ఘనంగా మహాభోగ్ భండారో

-గోర్ సిక్వాడి--గోర్ సేన ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన బంజారా సమాజం

తాండూర్ - తెలంగాణ పత్రిక:

తాండూర్ నియోజకవర్గంలో ఆదివారం మహాభోగ్ భండారో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గోర్ సిక్వాడి--గోర్ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలు, తండాల నుంచి బంజారా సమాజానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలను ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బంజారా సమాజానికి చెందిన పెద్దలు, నాయకులు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ తండాల నుంచి వచ్చిన ప్రజలు ఒకే వేదికపై కలుసుకుని ఆత్మీయంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, సంప్రదాయాల పరిరక్షణపై కార్యక్రమంలో ప్రాధాన్యత ఇచ్చారు. గోర్ సిక్వాడి--గోర్ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన మహాభోగ్ భండారో కార్యక్రమం సందర్భంగా బంజారా సమాజం యొక్క సంప్రదాయ వైభవం కనిపించింది. కార్యక్రమంలో పాల్గొన్న వారు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. వివిధ తండాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో కార్యక్రమ ప్రాంగణంలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బంజారా సమాజం తమ



సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండి భవిష్యత్ తరాలకు తమ సంస్కృతి, ఆచారాల ప్రాధాన్యతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సమాజ పెద్దలు, నాయకులు, యువత, మహిళలు, వివిధ తండాల ప్రజలకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# నవోదయ విద్యాలయంలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

మాడ్గులపల్లి//నల్గొండ//సెప్టెంబర్ 27:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండలకేంద్రం లోని నవోదయ విద్యాలయం లో మిర్యాలగూడ షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షీ టీం ఎస్ఐ తబిత, కానిస్టేబుల్ మహమ్మద్ ముజీబ్ హుస్సేన్ హాజరై విద్యార్థులకు వివిధ అంశా లపై అవగాహన కల్పించారు. నేటి సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల ను దృష్టిలో ఉంచుకొని రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ పెట్టు కోవడం ఎంత అవసరమో వివరించారు. మైనర్లు వాహ నాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలను గురించి తెలియజేశారు.అదేవిధంగా విద్యాసంస్థల్లో ర్యాగింగ్ అనేది చట్టరీత్యా నేరమని, దాని వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్చరించారు. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, బాధితు లు భయపడకుండా వెంటనే ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం సోషల్ మీడియా వినియోగం పెరగడంతో దాని వల్ల కలిగే లాభనష్టాలను వివరించారు. తెలియని వ్యక్తులతో పరిచయాలు, వ్యక్తి గత ఫోటోలు పంచుకోవడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయని, అపరిచితులు



బెదిరింపులకు పాల్పడితే ధైర్యంగా షీ టీంను ఆశ్రయించాలని తెలిపారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్, సైబర్ నేరాల వల్ల చాలా మంది ఆర్థికంగా నష్టపోతున్నారని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఆపదలో ఉన్న మహిళలు, బాలికలు భయపడకుండా డయల్ 100 కు లేదా షీ టీం వాట్సాప్ నంబర్ కు సమాచారం ఇస్తే తక్షణ సహాయం అందిస్తామని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ సబిత తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉద్యమకారుల తొమ్మిదవ ఆవిర్భావ దినోత్సవం

-హాజరైన వలిగొండ ఉద్యమకారుల ఫోరం నాయకులు

తెలంగాణ భద్రకా వలిగొండ మండలం సెప్టెంబర్ 27.

యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం యాదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ జిట్టా బాలకృష్ణ రెడ్డి ప్రాంగణంలో ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి గౌరవాధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ నుండి ఉద్యమకారులు ఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు బొడిగే సుదర్శన్, బత్తిని సహదేవ్ గౌడ్,గంధ మల్ల మల్లమ్మ, కొండూరు శ్రీరాములు, నీలమ్మ,చిలుగూరి సత్తిరెడ్డి, కన్నె కంటి శ్రీనివాస్



చారి,కదిరేణి స్వామి, బత్తిని రవి, మల్లం వెంకటేశం, పల్లెర్ల రామచందర్,ఎదురుగట్ల యాదగిరి, సందయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు టి ఎస్ టేక్మాల్ మండల శాఖ ఎన్నికలు

-అధ్యక్షులుగా ఎండి అమీరుద్దీన్ , ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ సహదేవ్ .

టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27





టేక్మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టేక్మాల్ లో పి ఆర్ టి యు టి ఎస్ టేక్మాల్ మండల శాఖ సర్వసభ్య సమావేశం నిర్వహించారు 2026-28 సంవత్సం నికి ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి మండలంలోని పి ఆర్ టి యు టి ఎస్ మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులు మరియు అధిక సంఖ్యలో ప్రాథమిక సభ్యులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు హాజరై పి ఆర్ టి యు టి ఎస్ టేక్మాల్ మండల శాఖ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా పాపన్నపేట మండల శాఖ అధ్యక్షులు పంతులు రాజు మరియు కౌడిపల్లి మండల శాఖ ప్రధాన కార్యదర్శి బాలకిషన్ వ్యవహరించారు. మండల కార్యవర్గంలో 12 పోస్టులకు గాను 12 నామినేషన్లు దాఖలు కాగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పంతులు రాజు ప్రకటించారు. మండల శాఖ అధ్యక్షులుగా నాల్గవసారి ఎండి అమిరుద్దీన్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల టేక్మాల్ , ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ సహదేవ్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల సాలోజిపల్లి , అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్ శ్రీకాంత్ రెడ్డి మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్ ప్రియాంక ఉపాధ్యాక్షులుగా నాయకం శ్రీకాంత్ మరియు బి అశోక్ , మహిళా ఉపాధ్యక్షులుగా బి శ్వేత రవళి , కార్యదర్శులుగా టీ నరేష్ , మరియు శివ మహిళా కార్యదర్శులుగా ఏ నాగరాణి మరియు హర్ష ఫాతిమా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రాజు వివరించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ , మాజీ అధ్యక్షులు సుంకరి కృష్ణ ప్రధాన కార్యదర్శి సామ్య , మండలంలోని ఉపాధ్యాయులు బాల్య, వినోద్ కుమార్, ఆర్ రమేష్, కృష్ణ, ప్రశాంత్ తదితరులు అభినందించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ ఈరోజు అధిక సంఖ్యలో సుమారు 137 మంది ప్రాథమిక సభ్యులు హాజరై ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మీ అందరికీ సేవలు చేయడానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు

# బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్. సాయిబాబా గౌడ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 27 సెప్టెంబర్



భారతీయ జనతా యువ మోర్చా (బిజేవైఎం) జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెదక్ మండలం బొల్లారం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు రామస్వామి సాయిబాబా గౌడ్ ను నియమిస్తూ ఆదివారం బిజేవైఎం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికైన సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులను వెంటనే విడుదల చేయాలని అయన డిమాండ్ చేశారు. తనకు వచ్చిన పదవితో మరింత బాధ్యత పెరిగిందిన్నారు.తన ఎన్నికకు కృషిచేసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావ్, బిజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కొండి గణేష్ బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

**మృతుడి కుటుంబానికి తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి 10000 పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత**



కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బక్కి నరసింహ అనారోగ్య కారణంగా నిన్న సాయంత్రం మృతి చెందారు ఇట్టి విషయాన్ని గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబానికి 10000 పదివేల రూపాయలు మృతుని భార్య వనజకు ఆర్థిక సాయం అందజేశారు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుతున్నానని అన్నారు ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూత్కూరి వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఎల్లమ్మ తిరుపతయ్య వార్డు సభ్యులు లక్ష్మీదేవి వెంకటయ్య శేఖర్ సుమన్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తిరుపతి గ్రామ నాయకులు గ్రామ నాయకులు రాములు , రవి టింకు ప్రదీప్ రెడ్డి రబ్బాని శీను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల మరమ్మత్తు కోసం పాదయాత్ర

ఇల్లంతకుంట సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక



మండలంలో రహదారులకు మరమ్మత్తులు చేయాలని, వంతెన పనులు పూర్తి చేయాలని కోరుతూ అన్ని పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పాదయాత్ర చేపట్టారు.ఇల్లంతకుంట నుంచి అనంతారం మీదుగా రహీంఖాన్ పేట, వెల్జిపూర్, గుడెంపల్లి, వల్లంపట్ల, ఒగులాపూర్ గ్రామాల నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్లే దారులు బాగుచేయాలని, అనంతారం వంతెన, ఒగులాపూర్ కాలువ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు సురక్షితమైన బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ ఇల్లంతకుంట బస్టాండు నుంచి పాదయాత్ర మొదలుపెట్టి అనంతారం, రహీంఖాన్ పేట, ఎర్ర నర్సుపల్లి, వెల్జిపూర్ వరకు మొదటి రోజు యాత్ర ముగించామని తెలిపారు. సోమవారం 28న రెండవ రోజు వల్లంపట్ల గ్రామం నుంచి మొదలై ఒగులాపూర్ మీదుగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వరకు నడిచి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తామని చెప్పారు. పాదయాత్రకు అన్ని పార్టీల నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏనుగుల లింగన్న, తీపిరెడ్డి తిరుపతి రెడ్డి, కొంపెల్లి పర్శరాములు, కముటం తిరుపతి, గరిగే శ్రీనివాస్, బత్తిని భూమేష్ గౌడ్, సంగెం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

-నేటి తరానికి కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ఆదర్శం

-తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహనీయుడు

కొత్తగూడెం, సెప్టెంబర్ 27: తెలంగాణ పత్రిక



స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ఆయన, అనంతరం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటంలోనూ తన వంతు పాత్ర పోషించారని పేర్కొన్నారు. 1952లో తొలిసారిగా ఆసిఫాబాద్ నుంచి శాసనసభకు ఎన్నికైన బాపూజీ, అనంతరం భువనగిరి నియోజకవర్గం నుంచి 1967, 1972లో శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. 1957--60 మధ్య ఉపసభాపతిగా, అనంతరం మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని సైతం త్యజించి ఉద్యమంలోకి వచ్చిన తొలి మంత్రిగా కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్రలో నిలిచిపోయారని నాయకులు గుర్తుచేశారు. అధికార పదవుల కంటే తెలంగాణ ప్రజల ఆకాంక్షలకే ప్రాధాన్యతనిచ్చిన ఆయన త్యాగం చిరస్మరణీయమన్నారు. బీసీలు, అణగారిన వర్గాల హక్కుల కోసం కూడా బాపూజీ నిరంతరం కృషి చేశారని, సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆయన సాగించిన పోరాట స్ఫూర్తిని నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. బీసీల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి ప్రత్యేకంగా స్మరించుకోవాల్సినదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవా సమితి అంతర్జాతీయ పొద్దు రాజు కొట్టడం జిల్లా అధ్యక్షులు కత్తి బాలకృష్ణ, జనసేన పార్టీ నాయకులు మున్నాబాయ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు --- సామాజిక న్యాయం, సమానత్వం, తెలంగాణ ఆత్మగౌరవం --- నేటి తరానికి స్ఫూర్తిగా నిలవాలని నాయకులు ఆకాంక్షించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

-పార్టీలకతీతంగా బీసీల ఓట్లు బీసీలే వేసుకున్నప్పుడే ఆయనకు నిజమైన నివాళి:జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 27:(తెలంగాణ పత్రిక):-



స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా ఎల్బీ నగర్ లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల ఉద్యమకారుడిగా స్వాతంత్ర సమరయోధుడిగా, తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969లో తన మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా రాజీనామా చేసిన గొప్ప ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం తపించిన బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బహుజనులు ఐక్యంగా ఉండి, పార్టీలకతీతంగా తమ రాజకీయ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బీసీల ఓట్లు బీసీలే వేసుకుని, తమ రాజకీయ ప్రాతినిధ్యాన్ని సాధించుకున్నప్పుడే కొండా లక్ష్మణ్ బాపూజీకి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని జాజుల లింగంగౌడ్ అన్నారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో న్యాయమైన వాటా దక్కేలా బహుజన సమాజం ఐక్యంగా పోరాడాలని ఆయన కోరారు.

# మిర్యాలగూడలో ఘనంగా కరాటే బెల్ట్ పరీక్ష

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 27:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద వివేకానంద ఉచిత కరాటే శిక్షణ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ పరీక్ష కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి నవీన్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ నేటి సమాజంలో బాలబాలికలకు ముఖ్యంగా మహిళలకు ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో అవసరమని పేర్కొన్నారు. కరాటే శిక్షణ ద్వారా పిల్లల్లో క్రమ శిక్షణ, శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రత పెరుగు తాయని తెలిపారు. ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తున్న వివేకానంద కరాటే అకాడమీ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. బెల్ట్ పరీక్ష లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ మెరుగైన బెల్ట్ లు సాధించిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించి అభినందించారు. ఈ కార్య క్రమంలో పలువురు పురపాలక సభ్యులు, నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్,అకాడమీ మాస్టర్లు, శిక్షకులు, కరాటే విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొత్తపల్లిలో ప్రాథమిక సహకార సంఘ మహాజన సభ

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో సాధారణ మహాజన సభ సోమవారం నాడు సంఘ అధ్యక్షులు డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు సంఘ సీఈఓ కమలేష్ ఒక ప్రకటనలతో తెలిపారు. ఈ సమావేశంలో గత మహాజనసభ సమావేశపు తీర్మానాలు చదివి వినిపించుట గురించి, 2025 –26 సంవత్సర వార్షిక పరిపాలన జమ –ఖర్చుల వ్యాపార ఖాతా లాభ నష్టముల పై,ఖాతా. ఆస్తి బాధ్యతల పట్టికల పరిశీలన ఆమోదం పై, 2025 26 సంవత్సర ఆడిట్ రిపోర్ట్ పరిశీలించి ఆమోదించుట పై, సమావే శం సమావేశం నిర్వహించడం జరుగుతుందని ప్రాథమిక సహకార సంఘ కార్యదర్శి కమలేష్ తెలిపారు.

# ఇన్కాయిస్, ఐటీ కారిడార్ లను సందర్శించిన వింధ్య వ్యాలీ విద్యార్థులు




తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 27

జిల్లా కేంద్రంలోని మెహర్ నగర్ వింధ్య వ్యాలీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం హైదరాబాదులోని ఇన్కాయిస్, ఐటీ కారిడార్లను సందర్శించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహనను పెంపొందించడంతోపాటు, సముద్ర విజ్ఞానం, వాతావరణ పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల పై అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాల విద్యార్థులు విజ్ఞాన యాత్రను చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇంకాయిస్ లో సముద్రాలకు సంబంధించిన సమాచారాన్ని ఎలా సేకరిస్తారు, విశ్లేషిస్తారు, ప్రజలకు ఎలా అందిస్తారని విషయాలను తెలుసుకున్నారు. సముద్ర పరిస్థితులు, సునామీ హెచ్చరికలు, అలల సమాచారం, తుఫానుల ప్రభావం, సముద్ర వాతావరణ పరిస్థితులు తదితర అంశాలపై నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ఐటీ కారిడార్ లోని ఐటీ సంస్థలను ఐటీ పార్కులను విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో వింధ్య వ్యాలీ పాఠశాల చైర్ పర్సన్ రామవరం లక్ష్మీ ప్రకాష్ రావు, మేనేజింగ్ డైరెక్టర్ రామవరం పృధ్వి రావు, ప్రిన్సిపాల్ జి ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఓదెల లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక /ఓదెల (27 సెప్టెంబర్)

ఓదెల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు నిర్వహించారు కొండా లక్ష్మణ్ బాబూజీ చిత్రపటానికి పూలమాలయ ఘనంగా నివాళులర్పించారు ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం. ఓదెల పద్మశాలి సంగం గౌరవ అధ్యక్షులు మెరుగు భీష్మ చారి మాజీ అధ్యక్షులు క్యాతం వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులు క్యాతం శ్రీనివాస్ క్యాతం మల్లేశం కొంపెల్లి సతీష్ క్యాతం రాజేంద్రప్రసాద్ సదానందం సత్యనారాయణ లింగమూర్తి వడ్డేపల్లి పరంధాములు శ్రీరాముల మల్లేశం తాటికొండ సత్యం వంగరి చందు సింగని రాజేందర్ బూర రామచంద్రం ఆడెపు రవి అరూకాల సదానందం కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదాత కొట్టూరి లింగయ్యకు వందనం

తెలంగాణ పత్రిక/ ఓదెల (27 సెప్టెంబర్)



నేత్రదాత కొట్టూరి లింగయ్య కు ఘనంగా సంస్మరణ సభ ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామానికి చెందిన కొట్టురి లింగయ్య అనారోగ్యంతో మృతి చెందగా లింగయ్య కుటుంబ సభ్యులు సదా ఆశయ ఫౌండేషన్కు నేత్రాలు దానం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆదివారం కొమిర గ్రామంలో 11వ రోజు సందర్భంగా నేత్రదాతకు ఘనంగా సంస్మరణ సభ నిర్వహించి కుటుంబ సభ్యులకు సదా ఆశయ ఫౌండేషన్ జ్ఞాపకం అందించిన ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మ చారి ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన బంధుమిత్రులకు శరీర నేత్ర అవయవ దానాల గురించి అవగాహన కల్పించారు శరీర అవయవ దానాలు చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడమే కాక వాళ్ళ కుటుంబాలలో వెలుగులు నింపిన వారం అవుతామని చనిపోయిన తర్వాత కాల్చి బూడిద చేసే శరీర అవయవ నేత్ర దానం చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని విలువైన నేత్రాలను దానం చేసేందుకు అందరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు మృతుడి భార్య భూలక్ష్మి కుమారులు రాజయ్య శ్రీనివాస్ కోడలు పద్మ లత మరియు మానవులు మనమరాలు తో కలిసి తదితరులు పాల్గొన్నారు

# నేడు విప్లవ జ్యోతి అగ్ని కణం భగత్ సింగ్ జయంతి

కామారెడ్డి, సెప్టెంబర్ 27,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



భారత స్వాతంత్ర్య సమరం లో విప్లవ తేజం,అమరవీరు డు భగత్ సింగ్ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో తన అపార మైనధైర్యసాహసాలతో,అనన్య సామాన్యమైన త్యాగంతో రగిలిన విప్లవ తేజం భగత్ సింగ్. మాతృభూమి స్వేచ్ఛ కోసం అతి పిన్న వయసులోనే ప్రాణాలర్పించి, కోట్లాది మంది భారతీయుల్లో దేశభక్తి రగిలిం చినఅమరవీరుడుఆయన.భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న పంజాబ్లోని లైల్పూర్ జిల్లా ప్రస్తుతం పాకిస్తాన్లో ఉంది. బంగ్రా గ్రామంలో జన్మించారు. ఆయన కుటుంబంలో తండ్రి కిషన్ సింగ్, బాబాయి అజిత్ సింగ్లు కూడా స్వాతంత్ర్య సమరయోధులే. చిన్నతనం నుంచే ఇంట్లో స్వదేశీభావాలు, దేశభక్తి వాతావరణాన్ని పీల్చి పెరిగిన భగత్ సింగ్, నాటి బ్రి టిష్ పాలన పట్ల తీవ్ర నిరసన పెంచుకున్నారు. 1919 నాటి జలియన్వాలాబాగ్ దురంతం ఆయన హృదయాన్ని తీవ్రంగా కలిచివేసింది. ఆ ప్రదేశాన్ని సం దర్శించి, నెత్తురోడిన మట్టిని సీసాలో సేకరించి తనతోతెచ్చు కుని నిత్యంస్ఫూర్తిపొందేప్రాంగ ణం అది.గాంధీజీ చేపట్టిన సహాయ నిరాకరణోద్యమం చౌరీచౌరాఘటనతోనిలిచిపోవ డంతో, భగత్ సింగ్ విప్లవ మా ర్గాన్నిఎంచుకున్నారు.యువత లో దేశభక్తిని, విప్లవ భావాల ను నింపడానికి నౌజవాన్ భార త్ సభ'ను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత చంద్రశేఖర్ ఆజా ద్, సుఖ్దేవ్, రాజ్గురు వంటి యోధులతో కలిసి 'హిందూస్థా న్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసి యేషన్' లో క్రియాశీలకంగా మారారు.సైమన్ కమిషన్ నిరసనల్లో తీవ్రంగా గాయపడి మరణించిన లాలా లజపత్ రాయ్ మరణానికి ప్రతీకా రం గా, భగత్ సింగ్మరియుఆయ న సహచరులు బ్రిటిష్ పోలీస్ అధికారి సాండర్స్ను వధించా రు. ఆ తర్వాత బ్రిటిష్ప్రభుత్వ అణచివేత ధోరణిని ప్రపంచాని కిచాటడానికి,ప్రజలనుమేల్కొల పడానికి 1929 ఏప్రిల్ 8న ఢిల్లీలోని కేంద్ర శాసనసభ లో భగత్ సింగ్, బతుకేశ్వర్ దత్ బాంబులు విసిరారు. ఎవరినీ చంపడం తమ ఉద్దేశం కాదని, "చెవిటి ప్రభుత్వానికి వినపడే లా చేయడమే" తమ లక్ష్యమ ని చాటారు. "ఇంక్విలాబ్ జిం దాబాద్ ,విప్లవం వర్ధిల్లాలి అని నినాదాలు చేస్తూ స్వేచ్ఛగా లొంగిపోయారు.జైలులో ఉన్న సమయంలో కూడా రాజకీయ ఖైదీల హక్కుల కోసం భగత్ సింగ్ సుదీర్ఘంగా 63 రోజుల పాటు నిరాహార దీక్ష చేశారు. నాడు జైలు నుంచి ఆయన రాసిన వ్యాసాలు, లేఖలు ఆయనలోనిగొప్పతత్వవేత్తను, ఆలోచనాపరుడిని ఆవిష్క రించాయి.బ్రిటిష్ ప్రభుత్వం 1931 మార్చి 23న భగత్ సింగ్తో పాటు సుఖ్దేవ్, రాజ్గురులను లాహోర్ జైలులో ఉరితీసింది.ఉరికంబా న్ని అధిరోహించే సమయంలో కూడా చిరునవ్వుతో, దేశభక్తి గీతాలు ఆల పిస్తూ వారు ప్రాణాలర్పించారు. కేవలం 23 ఏళ్ల వయసులోనే అమరత్వ పొందిన భగత్ సింగ్, భారతీ య యువతకు నిత్య స్ఫూర్తిప్ర దాతగాచరిత్రలోనిలిచిపోయారు.

# మామునూర్ ఎన్ సి సి క్యాంపులో సైబర్ సెక్యూరిటీ మరియు ఆన్లైన్ మోసాల గురించి తీసుకునే జాగ్రత్తలపై శిక్షణ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 27



మామునూర్ పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ లో జరుగుతున్న కంబైన్డ్ ఆన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ VII యొక్క క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ డి.వి సంతోష్ మెహెర్ మరియు డిప్యూటీ క్యాంపు కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ విజయకుమార్ టి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్సిసి శిక్షణలో భాగంగా సైబర్ సెక్యూరిటీ మరియు ఆన్లైన్ లో జరిగే మోసాలపై కే రాజ్యలక్ష్మి సర్కిల్ ఇన్స్పెక్టర్ పిటిసి మామునూరు సమావేశంలో మాట్లాడుతూ ఆన్లైన్లో పెట్టుబడి పెట్టండి ఒకే సంవత్సరంలో మూడింతలు పొందండి, బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నాను మీరు అర్జెంటుగా కేవైసీ అప్డేట్ చేసుకోవాలని, మీకు లోన్ ఇస్తామని లోన్ యాప్ ఓపెన్ చేయండి, కస్టమ్స్ ఆఫీసు నుండి ఫోన్ చేస్తున్నాము మీరు టాక్స్ పే చేయలేదు, మీకు కొరియర్ వచ్చింది ఓటిపి చెప్పండి, మీ పిల్లలు డిజిటల్ అరెస్ట్ అయ్యారని, ఒక రింగు షేర్ చేసి మీరు 5 మెంబర్స్ కు పంపిస్తే గిఫ్ట్ వస్తుందని, మీ ఫోన్ పే నెంబర్ నుండి నాకు డబ్బులు వచ్చాయని వాటిని తిరిగి పంపిస్తాను మీ నెంబర్ చెప్పండి అలాగే సోషల్ మీడియా ద్వారా సంబంధాలు పెట్టుకుని మాట్లాడే వారిని నమ్మొద్దని ఆన్లైన్ షాపింగ్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని వేటినీ నమ్మవద్దని సవివరంగా తెలియజేశారు. తదుపరి సీనియర్ ఇన్స్పెక్టర్ రామ్మూర్తి గారు మాట్లాడుతూ మీరు ఆన్లైన్లో మోసగింపబడ్డామని తెలిసినట్లయితే మీరు వెంటనే 1930 కి కాల్ చేయండి అని తెలియపరిచారు, ఏపీకే ఫైల్స్ ఇన్స్టాల్ చేసుకోవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు సీనియర్ జెసిఓ సంజయ్ కుమార్ రానా, ట్రైనింగ్ జేసిఓ సుబేదార్ రమేష్,టెక్ బాహదూర్, ఇంద్రపాల్ బిహెచ్ఎం అమోల్ గవాయి,నాయక్ ఆంజనేయులు,ఎన్సిసి ఆఫీసర్లు లెఫ్టినెంట్ సబిత, చీఫ్ ఆఫీసర్ ఎల్ కుమారస్వామి, సుమలత, సంగీత, దివ్య, జిసిఐ కె ఎస్ సుజితా దేవి,గాయత్రి, కేర్ టేకర్లు సుభద్ర,శిల్ప,శ్రీలత,శైలజ మరియు ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ కి ఘన నివాళులు.. ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ ప్రతినిధి //సెప్టెంబర్ 27:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం లో తెలంగాణ ఉద్యమ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మిర్యాలగూడ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా తెలంగాణ ఉద్యమకారుడిగా బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారు కొనియాడారు. ఆయన ఆశయాలు సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి





**- అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా**

ఆత్మకూరు: సెప్టెంబర్ 27, (తెలంగాణ పత్రిక):

మండలంలోని నాగయ్యపల్లె గ్రామానికి చెందిన మాదాసి సూరయ్య, పెద్దాపురం గ్రామానికి చెందిన నామిని కళావతి, కొమ్ముల జయ, చాపర్తి సమ్మయ్యలు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.దఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ జెడ్పిటిసి కక్కెళ్ళ రాధిక రాజు, అల్వాల రవి, జిల్లా కమిటీ సభ్యులు, సమన్వయ కమిటీ సభ్యులు, సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

ఇల్లంతకుంట సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక

మండలంలోని అనంతగిరి గ్రామంలో కొలువుదీరిన శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం 7వ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనం





తగిరి సర్పంచ్ నవీన్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, టెంపుల్ చైర్మన్ కోలపురి అనంతగిరి, ప్యాక్స్ చైర్మన్ ఉట్కూరి వెంకటరమణారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పి.వెంకటి, అనంతగిరి వినయ్ కుమార్, భాగ్యలక్ష్మి తో పాటు ఆలయ పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

-జ్ఞాపకాల బడిలో - స్నేహితుల సందడి..!
-29 ఏళ్ల తర్వాత మళ్లీ ఒక్కచోట చేరిన 1996--97 బ్యాచ్
-గురువులను ఘనంగా సత్కరించి పాదాభివందనం చేసిన పూర్వ విద్యార్థులు

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక.

29 ఏళ్ల క్రితం ఒకే తరగతి గదిలో కూర్చొని చదువుకున్న చిన్ననాటి స్నేహితులు,ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ఒక్కచోట చేరారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సందడి చేశారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1996--97 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బుద్వేల్‌లోని ఎస్ఎన్ఆర్ బ్యాంకెట్ హాల్‌లో ఆత్మీయంగా జరిగింది.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయురాళ్లు ఉమాదేవి,సునీతలను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేయడంతో పాటు పాదాభివందనం చేసి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. గురువులను చూసిన విద్యార్థులు ఒక్కసారిగా పాఠశాల రోజుల జ్ఞాపకాల్లోకి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాళ్లు ఉమాదేవి,సునీత మాట్లాడుతూ..తమ వద్ద చదువుకున్న విద్యార్థులంతా 29 ఏళ్ల తర్వాత కూడా అదే ఆత్మీయతతో ఒక్కచోట చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.విద్యార్థులు ఎక్కడ ఉన్నా తమను గుర్తు పెట్టుకుని ఇంత ప్రేమతో సత్కరించడం జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని



పేర్కొన్నారు.అప్పట్లో తరగతి గదిలో అల్లరి చేస్తూ కనిపించిన విద్యార్థులు, నేడు బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఎదిగి తమ ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ విద్యార్థుల అభివృద్ధి, సంతోషమే ఉపాధ్యాయులకు నిజమైన గౌరవమని తెలిపారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ..పాఠశాల రోజుల్లో తమకు విద్యతో పాటు క్రమశిక్షణ,విలువలు నేర్పిన గురువులను జీవితాంతం మరచిపోలేమన్నారు. ఎన్నేళ్లు గడిచినా బాల్య స్నేహాలు,గురువులతో ఉన్న అనుబంధం చెక్కుచెదరలేదని పేర్కొన్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనం తమకు మళ్లీ బాల్యాన్ని గుర్తుచేసిందని ఆనందం వ్యక్తం చేశారు.

# కొత్తపేట తండాలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 27:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం కొత్తపేట తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి లబ్ధిదారుల కుటుంబ సభ్యులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నూతన గృహాల్లో గృహప్రవేశం చేసుకుంటున్న లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకునే అవకాశం కల్పించినందుకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘ సభ్యులకు రాత పరీక్షలు

-అక్షరాస్యతతో మహిళలకు ఆత్మవిశ్వాసం
-అమ్మకు అక్షరమాల ఉల్లాస్‌లో 270 మంది రాత పరీక్షలు రాసిన మహిళలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ విద్యాలయంలో సెర్ప్ ఆధ్వర్యంలో 'అమ్మకు అక్షరమాల ఉల్లాస్' కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు రాత పరీక్షలు నిర్వహించారు ఈ పరీక్షల్లో మండలంలోని వివిధ మహిళా సంఘాలకు చెందిన సుమారు 270 మంది మహిళలు పాల్గొన్నారు చదవడం, రాయడం, సులభమైన లెక్కలు చేయడం వంటి అంశాలపై పరీక్ష





నిర్వహించారు మహిళల్లో అక్షరాస్యత స్థాయిని తెలుసుకోవడంతో పాటు, రోజువారీ జీవితంలో అవసరమైన సమాచారాన్ని స్వయంగా చదివి అర్థం చేసుకునేలా శిక్షణ ఇవ్వడం కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. తమ సంఘాల్లో జమ అవుతున్న నగదు, ఖాతాల్లో ఉన్న నిల్వలను తెలుసుకోవడంతో పాటు బస్సుల వివరాలు, ఇతర అవసరమైన సమాచారాన్ని చదివే సామర్థ్యం పెంపొందుతుందని పేర్కొన్నారు కార్యక్రమంలో ఏపీఎం జయసుధ, సీసీలు ఏడబోయిన బాబు, సురేందర్,సీఏలు, వీవోలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# ఒకే రాత్రి మూడు ఇళ్లలో చోరీ బద్దిపడగలో భయాందోళనలు

-తాళాలు పగులగొట్టి నగదు, ఆభరణాల కోసం దుండగుల గాలింపు
-రాత్రి వేళ పోలీసు గస్తీ పెంచాలని గ్రామస్థుల విజ్ఞప్తి

నంగునూరు, సెప్టెంబర్ 27(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో ఒకే రాత్రి మూడు ఇళ్లలో చోరీలు జరగడంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. శనివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు మూడు వేర్వేరు ఇళ్లను లక్ష్యంగా చేసుకుని తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన తాటిపాముల జనార్దన్‌గౌడ్, ఒరిగంటి గణేశ్ రెడ్డి, సందబోయిన అయిలేశ్ ఇళ్లలో దుండగులు చోరీకి పాల్పడినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు గాఢనిద్రలో ఉన్న సమయంలో ఇళ్ల తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు, ఇళ్లలోని వస్తువులను చిందరవందర చేసి నగదు, విలువైన వస్తువులు, ఆభరణాల కోసం వెతికినట్లు బాధితులు తెలిపారు. మూడు ఇళ్లలో రూ.అయిదు వేల నగదు, ఇరవై తులాల వెండి ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు ఎత్తుకెళ్లారు. బాధితులు తమ ఇళ్లలోని వస్తువులను పరిశీలించిన అనంతరం చోరీకి గురైన ఆస్తుల వివరాలను పోలీసులకు వెల్లడించారు. చోరీ సమాచారం అందుకున్న రాజగోపాల పేట పోలీసులు వెంటనే గ్రామానికి చేరుకుని ఘటనా స్థలాలను పరిశీలించారు. బాధితుల ఫిర్యాదుల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగల ఆచూకీ కోసం పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఒకే రాత్రి ఒకే గ్రామంలో మూడు ఇళ్లలో చోరీలు జరగడంతో బద్దిపడగ గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాత్రివేళల్లో పోలీసు గస్తీని పెంచాలని గ్రామస్థులు పోలీసులను కోరుతున్నారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని స్థానికులు సూచిస్తున్నారు. పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి చోరీలకు పాల్పడిన దుండగులను త్వరగా పట్టుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన నాగంపేట విద్యార్థులు

-ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందజేత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రతిభకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులు అవార్డును అందుకున్నారు జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడు బాల ఎల్లయ్య పి.టి శాంత, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్



తెలంగాణ పత్రిక/ ఓదెల (27 సెప్టెంబర్)

ఓదెల: ఇటీవల మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే విజయ రమణారావు పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కష్ట సమయంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు




రాజేంద్రనగర్ పోతున్నది సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు పద్మశాలి కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను, తెలంగాణ కోసం ఆయన పడిన తపనను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి శంషాబాద్ సంఘం అధ్యక్షుడు పులిపాటి పాండు, పులిపాటి బాల్‌రాజ్ , రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు వర్కల శ్రీరాములు, ఆంజనేయులు, కృష్ణ, రమేష్, వడిచర్ల వెంకటేష్, శ్రీను, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## 30 న ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ ఖో ఖో జట్ల ఎంపిక

తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 27

కరీంనగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా (పెద్దపల్లి జిల్లా మినహా) సీనియర్ ఖో ఖో జట్ల ఎంపిక పోటీలను ఈనెల 30 న నిర్వహించనున్నారు. మహిళలు పురుషుల విభాగాలలో ఈ పోటీలను జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 9 గంటల నుంచి నిర్వహించనున్నామని జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వై మహేందర్ రావు, ఉపాధ్యక్షులు ఆర్ ఐ ఆఫ్ పోలీస్ కుమారస్వామి, డాక్టర్ ఏ రవీందర్ లు తెలిపారు. జిల్లాలోని ప్రతిభ గల 14 సంవత్సరాలు నిండిన బాలికలు, 16 సంవత్సరాలు నిండిన బాలురు ఈ పోటీలలో పాల్గొనుటకు అర్హులని తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ చాటే క్రీడాకారులను వచ్చేనెల నల్గొండలో నిర్వహించనున్న 59వ సీనియర్స్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపిక చేయనున్నామని పేర్కొన్నారు. ఎంపికయ్యే ప్రాబబుల్స్ కు పది రోజులపాటు శిక్షణ శిబిరం ఉంటుందని, ఈ శిబిరంలో తుది జట్టును ఎంపిక చేస్తారని వారు పేర్కొన్నారు. క్రీడాకారులు తమ యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ తో హాజరుకావాలని వారు సూచించారు.

## అక్షర సత్యాలతో మహిళలకు ఆత్మవిశ్వాసం



ఎలిగేడు, సెప్టెంబర్27, (తెలంగాణ పత్రిక,):-

సర్ఫ్ ఆధ్వర్యంలో అమ్మకు అక్షరమాల ఉల్లాస కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు రాత పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో మండలంలోని వివిధ మహిళ సంఘాలకు చెందిన సుమారు 1506 మంది నిరక్షరాస్యులైన స్వశక్తి సభ్యుల చేత చదవడం రాయడం సులభమైన లెక్కలు చేయడం వంటి అంశాలపై పరీక్షలు నిర్వహించారు. మహిళలలో అవసరమైన సమాచారాన్ని స్వయంగా చదివి అర్థం చేసుకునేలా శిక్షణ ఇవ్వడం కార్యక్రమం రక్షమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గీత, సీసీ రాజ్ కుమార్, వివిధ గ్రామ సంఘంలోని వివోఏలు, వివో అధ్యక్షులు పాల్గొన్నారు.

## పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరిపై కేసు నమోదు

-వాహన తనిఖీల సందర్భంగా వాగ్వాదం.. కొనసాగుతున్న దర్యాప్తు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సముద్రలింగాపూర్ గ్రామ శివారులో పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరిపై కేసు నమోదైంది పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 26న సాయంత్రం సుమారు 7:30 గంటలకు పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా టీఎస్-02-ఇక్యూ-2553 నంబర్ గల ద్విచక్ర వాహనాన్ని ఆపారు. వాహన పత్రాలు చూపించాలని కోరగా వాహనం నడుపుతున్న మోతె ఉపేందర్ అతని తల్లి మోతె నిర్మల పోలీసులతో వాగ్వాదానికి దిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ వివరాలు వెల్లడించేందుకు నిరాకరించడంతో పాటు పోలీసు సిబ్బందిని బెదిరించినట్లు తెలిపారు. ఉపేందర్ కానిస్టేబుల్ చేతిలోని ట్యాబ్‌ను తోసివేసి విధులకు ఆటంకం కలిగించినట్లు, నిర్మల కూడా దురుసుగా ప్రవర్తించి న్యూసెన్స్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రధాన రహదారిపై సుమారు 30 నిమిషాల పాటు పోలీసుల విధులకు అంతరాయం కలిగించినట్లు తెలిపారు ఈ ఘటనపై పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## శంషాబాద్ వద్ద జాతీయ రహదారిపై కార్‌లో భారీ అగ్ని ప్రమాదం



రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక.

హైదరాబాద్ - బెంగళూరు జాతీయ రహదారిపై శంషాబాద్ వద్ద కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి ప్రయాణిస్తున్న కారులో నుండి మంటలు రావడాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే అప్రమత్తమయ్యాడు. కారును రోడ్డు పక్కన ఆపి కిందకు దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కళ్ళముందే కారులో మంటలు రావడంతో అందరూ చూస్తుండగానే కారు పూర్తిగా కాలిపోయింది. ఈ దృశ్యాన్ని చూసిన తోటి వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. సమాచారం అందుకున్న శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులు, ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజన్ లతో మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే కారు పూర్తిగా కాలిపోయింది. ప్రాథమికంగా షార్ట్ సర్క్యూట్ లేదా ఇంజన్ వేడెక్కడం వల్లే మంటలు చెలరేగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

## విద్యార్థుల భద్రతపై ధర్నా చేస్తే విమర్శించడం సిగ్గు చేటు

-ఆడబిడ్డల భద్రతపై మాట్లాడటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత

-కాంగ్రెస్ నాయకులపై విరుచుకుపడ్డ బిఆర్ఎస్ నాయకులు

పాలకుర్తి,సెప్టెంబర్ 27(తెలంగాణ పత్రిక):



పాలకుర్తి మండల కేంద్రంలోని బి.ఆర్.ఎస్.పార్టీ ఆఫీస్ లో పసునూరి నవీన్ కుమార్ మండల పార్టీ మాజీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనగామ జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, బానోత్ మహేందర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ.... పాలకుర్తి మండల కేంద్రంలోని ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు-మన బడి పేరుతో నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసింది ,పాలకుర్తి మండలంలో ఉన్న, కస్తూర్బ గాంధీ ,గూడూరులో ఉన్న ట్రైబెల్ వెల్ఫేర్ పాఠశాలకు,నిధులు మంజూరు చేయించి నూతన భవనాలను నిర్మించింది, పాలకుర్తి మండల కేంద్రానికి జ్యోతి రావ్ పూలె ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి మా దయాకర్ రావ్ నిధులు మంజూరు చేయించిన ఘనత దయాకర్ రావుది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పాలకుర్తి నుండి తొర్రూర్ కు మార్చిన ఘనత మీ ఎమ్మెల్యే ది?పాలకుర్తి మండల కేంద్రంలోని ఉచిత తరగుతుల శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి,ప్రభుత్వం ఉద్యోగులను,చేసిన ఘనత మా దయాకర్ రావ్ గారిది. జాబ్ మేళా ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థులకు ప్రయివేట్ రంగాలలో ఉద్యోగాలను ఇప్పించింది ఎవరో నియోజకవర్గ ప్రజలకు తెలుసు. ఎర్రబెల్లి దయాకర్ రావు ధర్నా చేసింది కుర్చీ కోసం కాదు.. విద్యార్థినుల భద్రత కోసం..ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకోవాలి.కూత వేటు దూరనున్న ఎమ్మెల్యే,బాధిత బాలికలను పరామర్శించకపోవడం,సిగ్గు చేటు,అధికారులు, ఎమ్మెల్యేతో సమీక్షలు చేశామని చెప్పడం కాదు.. విద్యార్థులకు సురక్షితమైన వసతి, పరిశుభ్రమైన గదులు,కనీస వసతులు కల్పించాలి.విద్యార్థినిల సమస్యను రాజకీయ విమర్శగా చూడటం కాంగ్రెస్ నేతల బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం అని అన్నారు. ఆడబిడ్డల భద్రతపై మాట్లాడటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతని నిజంగా ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారంటే.. ఇలాంటి ఘటనకు బాధ్యత ఎవరిది? నిర్లక్ష్యం ఎక్కడ జరిగింది? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ముందస్తు అప్రమత్తతో.. 'గుండె పోటును నివారించవచ్చు

-ప్రముఖ కార్డియాలజిస్ట్ ఎ. మనోజ్ కుమార్ రెడ్డిం

-ఈనెల 29న 'జ్యోతి' హాస్పిటల్లో మెగా కార్డియాక్ వైద్య శిబిరం

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 27:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి హాస్పిటల్ లో మారుతున్న ఆధునిక జీవనశైలి తో గుండెపోటు మరణాలు అధికమవుతున్నాయని ముందస్తు అప్రమత్తతో నివారించడం సాధ్యమవుతుందన్నారు. జ్యోతి ఆసుపత్రి కన్సల్టింగ్ డాక్టర్, ప్రముఖ కార్డియాలజిస్ట్ ఏ.మనోజ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ సరైన వ్యాయామం లేకపోవడం, తీవ్ర ఆందోళనకు గురికావడం, జంక్ ఫుడ్స్, శీతల పానీయాలు తదితర ఆధునిక జీవనశైలి వలన గుండెపోటు పెరిగిపోయి ఆకస్మిక కార్డియాక్ అరెస్టుతో మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. గుండెపోటు ఒక్కసారి తో వచ్చేది కాదని, కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన కొలెస్ట్రాల్, గుండె రంధ్రాలు మూసుకుపోవటం వలన గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. గుండెపోటు వచ్చేందుకు ముందే అనేక సంకేతాలు మానవ శరీరం తెలుపుతుందని దానిలో ముఖ్యంగా తీవ్ర అలసట, విపరీతంగా చెమటలు పట్టడం, మెడ భుజం కండరాలు లాగేయడం తదితర సింప్టమ్స్ వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా, సంబంధిత హృద్రోగ నిపుణులను కలిసి పరీక్షలు చేయించుకొని నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈనెల 29న మెగా కార్డియాక్ వైద్య శిబిరం పట్టణంలోని ప్రముఖ జ్యోతి హాస్పిటల్ 30ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మరియు ప్రపంచ హార్ట్ డే ను పురస్కరించుకొని మెగా కార్డియాక్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని డాక్టర్ ముప్ప రామారావు తెలిపారు. కార్డియాలజిస్ట్ మనోజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరంలో కేవలం 499 రూపాయలతో ఈసీజీ, టు డి ఈకో, సి.బి.పి, ఆర్ పి ఎస్ పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. 4999 రూపాయలతో యాంజియోగ్రామ్, యాంజియో ప్లాస్టి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అది నాతన వైద్య పరికరాలతో అతి తక్కువ ధరలో నిర్వహించే ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట డాక్టర్ జీవనజ్యోతి, డాక్టర్ శ్రీహర్ష తదితరులున్నారు.

## శంషాబాద్ లో స్వచ్ఛ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

-ఐక్య పోరాటాల ద్వారానే కార్మిక సమస్యలు పరిష్కారం

-డి కిషన్, సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక.



కార్మికులు సంఘటితంగా ఉండటం ద్వారానే సమస్యలను పరిష్కరించుకుంటామని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్ అన్నారు. జిహెచ్ఎంసి శంషాబాద్ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛ ఆటో కార్మికులు ఆదివారం రోజు జనరల్ బాడీ సమావేశం నిర్వహించి జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్ సమక్షంలో సిఐటియులో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ఫలితంగా అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడు సాధించుకున్న హక్కులు చట్టాలు పూర్తిగా కాలరాయబడుతున్నాయని ఇటీవల కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందని తత్ఫలితంగా కార్మికుల శ్రమను దోచి పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు ఉడికించేస్తున్నారని అన్నారు కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కార్డులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిందని కానీ మూడేళ్లు గడుస్తున్నా ఉద్యోగ ఉపాధి అవకాశాల గురించి మాట్లాడలేదని మండిపడ్డారు జిహెచ్ఎంసి పరిధిలో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి ఎలాంటి పారితోషకం ఆశించకుండా ప్రజల పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న స్వచ్ఛ ఆటో కార్మికుల కడుపులు కొట్టే విధంగా రాంకీ సంస్థను ప్రవేశపెట్టి ఆటో కార్మికుల ఉపాధిని రోడ్డు పాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు కనుక జిహెచ్ఎంసి పరిధిలో ఎలాంటి పని అయినా ప్రైవేట్ సంస్థలకు అప్పగించోద్దని డిమాండ్ చేశారు అదేవిధంగా సమాజానికి సేవ చేస్తున్న స్వచ్ఛ ఆటో కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్లు మొదటి ప్రాధాన్యతగా భావించి అర్హులైన వారందరికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం శంషాబాద్ సర్కిల్ స్వచ్ఛ కార్మికుల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది గౌరవాధ్యక్షులుగా డి కిషన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, అధ్యక్షులుగా బొంత మైసయ్య, ఉపాధ్యక్షులుగా సి రాజేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా జగ్గల సామ్యూల్ ప్రధాన కార్యదర్శిగా గుజ్జల శ్రీశైలం సహాయ కార్యదర్శిగా ఏ పరశురాం ఆర్గనైజింగ్ సెక్రటరీగా డి మహేష్ కోశాధికారిగా కె విజయ్ కుమార్ లను వీరితోపాటు మరో 15 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమంలో సిఐటియు నాయకులు జగ్గల శామ్యూల్, పవన్, ప్రవీణ్ మైసయ్య తదితరులు పాల్గొన్నారు

## కవితక్కను ముఖ్యమంత్రిగా చూడడమే లక్ష్యం..సుమలత శర్మ మజీద్

-టిఆర్ఎస్ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు కూర సురేష్ పటేల్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27



తెలంగాణ రక్షణ సేన అధినేత, టీఆర్ఎస్ పార్టీ నాయకురాలు కవితక్క సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు సంకెపెల్లి సుమలత శర్మ, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి మజీద్ అన్నారు గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో నియోజకవర్గ యువజన నాయకుడు సయ్యద్ జావిద్, మండల అధ్యక్షులు కూర సురేష్ గ్రామ శాఖ నాయకుడు బందెల రాజు ఆధ్వర్యంలో పలువురు టీఆర్ఎస్‌లో చేరారు. వారికి సుమలత శర్మ, మజీద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవితక్క ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న ఉద్యమాలకు ఆకర్షితులై రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛందంగా ప్రజలు పార్టీలో చేరుతున్నారని తెలిపారు కవితక్కను ముఖ్యమంత్రిగా చూడడమే తమ లక్ష్యమని చేరికల సందర్భంగా పలువురు పేర్కొనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కూర సురేష్, సంకెపెల్లి సుధాకర్ శర్మ, మార్వాడి దేవరాజు, బైరి రాజేష్, కొర్రి రమేష్, సిద్ధూ, చరణ్, సతీష్, కదిరే రేణుక, ఆకారం పుష్పలత, ముత్తవ్వ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# కేటీ రామారావు కాస్కో ఇక జాగ్రత్త



కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఈనెల 30వ తారీఖున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా మరియు సిరిసిల్ల జిల్లా పర్యటనలు ఉన్నందున కాంగ్రెస్ కార్యకర్తల్లో ప్రజల్లో జోష్ నింపడం ఖాయమని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఉన్నారు 60 కోట్లతో నిర్మించిన కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభిస్తారని తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరి స్తారని ఇంకా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు సుడానిధులు కోటి రూపాయలతో కలెక్టరేట్ ఉత్తరం వైపు నుండి ప్రధాన రహదారి నిర్మాణం చేశామని తెలిపాడు నిర్మాణానికి 65 లక్షలు గార్డెన్లకు సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి కోటి రూపాయలు పాత బిల్డింగు ఫేస్ లిఫ్టుకు 30 లక్షలు అన్నీ కలిపి మూడు కోట్ల సుడానిధులు వెచ్చించామని నరేందర్ రెడ్డి తెలిపారు బిజెపి నాయకులకు డ్రామాలు దాడులు నిత్య కృత్యమయాయని మొన్న నీటి విడుదలపై గ్రామ చేశారని నిన్న చాకలి ఐలమ్మ జయంతి వేడుకలో దాడికి పాల్పడ్డారని దాడుల సంస్కృతి మంచిది కాదని ఓపిక పడుతున్నామని ఇక చూస్తూ ఊరుకోబోమని నరేందర్ రెడ్డి హెచ్చరించారు కేబుల్ బ్రిడ్జిపై లైట్లు వెలగక పోవడానికి కారణం ఆనాడు లోకబోయి ష్టంగా చేసిన టెండర్ ప్రక్రియ వల్లనే అని ఆర్ఓబి నిర్మాణం ఆలస్యానికి కారణం మూడు సంవత్సరాల తర్వాత మెయిన్ పియర్స్ డిజైన్స్ ఇవ్వడం వల్లనే అని బిజెపి విఆర్ఎస్ల మధ్య ఉన్న చీకటి ఒప్పందం వల్ల ఈ రెండు పార్టీలు ఏనాడు విమర్శించుకోమని నరేందర్ రెడ్డి అన్నారు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ నేతల భూభాగోతాన్ని బట్టబయలు చేసిన నేపథ్యంలో సీఎం పర్యటన అనగానే టిఆర్ఎస్ నాయకులు ఉలిక్కిపడుతున్నారని ఇన్ని రోజులు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అని కేటీఆర్ ఇక కాస్కో అనే నరేందర్ రెడ్డి ఎదెలా చేశారు ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు వరాల నర్సింగ్గం పర్వతం మల్లేశం జగన్ రెడ్డి నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి షబానా మహమ్మద్ హస్త పురం తిరుమల జ్యోతి రెడ్డి భారీ కీర్తి కుమార్ అంజయ్య మామిడి సత్యనారాయణరెడ్డి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

# జూనియర్ కళాశాలల అండర్ -19 క్రీడా పోటీలు విజయవంతం







తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 27

కరీంనగర్: జూనియర్ కళాశాలల అండర్--19 టోర్నమెంట్--కమ్--సెలక్షన్స్‌లో భాగంగా బీచ్ వాలీబాల్ (బాల బాలికలు), హ్యాండ్‌బాల్ (బాల బాలికలు), వాలీబాల్ (బాలురు) పోటీలు, సెలక్షన్స్ విజయవంతంగా నిర్వహించారు. ఈ క్రీడా కార్యక్రమాలను ఢిల్లీ జూనియర్ కళాశాల చైర్మన్ సతీష్ రెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎల్. బన్సీలాల్, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎల్. బన్సీలాల్‌ను ఢిల్లీ జూనియర్ కళాశాల చైర్మన్ సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రతిభావంతులైన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎల్. బన్సీలాల్ మాట్లాడుతూ, ఈ క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి జట్లకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడా పోటీల నిర్వహణకు సహకరించిన ఢిల్లీ జూనియర్ కళాశాల యాజమాన్యానికి ఎల్. బన్సీలాల్ కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన చైర్మన్ సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు ప్రసాద్, సరిత, నాగుల శ్రీనివాస్, అశోక్, అనూప్ రెడ్డి, రాజశేఖర్, అజీమ్, సతీష్, హరీష్, సుమన్, శివప్రసాద్, బానోత్ రాజు, అంజలి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కులాలతో కలిసి ఉంటూనే రెడ్ల ఐక్యత పేదల సంక్షేమం కోసం కృషి చేయాలి







-రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల కార్పస్ పండు ఏర్పాటు చేయాలి.

-రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెడ్డి సంఘాలను ఐక్యం చేసాం.

-తెలంగాణ రెడ్డి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా మహాసభ పాలవంచ పెద్దమ్మ తల్లి గుడి వద్ద అంబిక ఫంక్షన్ హాల్ లో పాలవంచ మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పాతూరు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రెడ్డి సంఘం అధ్యక్షులు బద్దుల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని రెడ్డి సంఘాలను ఐక్యం చేసి ఒకే గూటికి తీసుకురావడం జరిగిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరుపుతూ రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు నిరుపేద రెడ్ల సంక్షేమం కోసం వెయ్యి కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని నిరుపేద రెడ్ల కుటుంబాల్లో ఉన్న విద్యార్థులకు నిరుద్యోగులకు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలని నిరుపేద రెడ్ల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు, పెన్షన్లు ఇతర సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ తదితర సమస్యలపై తీర్మానాలు చేసి ప్రతిపాదించడం జరుగుతుందని చెప్పారు. ఈ మహాసభలో భద్రాద్రి కొత్తగూడెం రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా జమ్మల సీతారామ రెడ్డి, జిల్లాజనరల్ సెక్రెటరీగా యరమల శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా కళ్లెం వెంకటరెడ్డి తో పాటుగా మరో 59 మందిని ఆఫీస్ బేరర్స్ ను కార్యవర్గ సభ్యులుగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలను కలుపుతూ నాయకత్వ బాధ్యతలు ఇవ్వటం జరిగింది. ఈ మహా సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఐదు నియోజకవర్గాలు 22 మండలాలు నాలుగు పట్నాలు నుండి 300 మందికి పైగా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# వినాయక నిమజ్జనాల తరహాలోనే రాబోయే దేవీ నవరాత్రులు డీజే హోరుకు దూరంగా భజనలతో నిర్వహించాలి

-డీజే శబ్దాల కన్నా మా సంస్కృతి సంప్రదాయాలే మిన్న

-బీజేపీ మాజీ రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యుడు: ద బాబయ్య నాయుడు

-వీరశైవ మండల అధ్యక్షుడు: ఉప్పు జగదీశ్వర్

-మండల సీనియర్ నాయకులు: రాజారాం రెడ్డి

బొంరాస్ పేట్ - తెలంగాణ పత్రిక:







వినాయక నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో, డీజేల హోరుకు దూరంగా భజనలు చేస్తూ నిర్వహించిన విధంగానే రాబోయే దేవీ నవరాత్రి ఉత్సవాలను కూడా ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించుకోవాల ని బీజేపీ మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర సభ్యుడు బాబయ్య నాయుడు, వీరశైవ మండల అధ్యక్షులు ఉప్పు జగదీశ్వర్, మండల సీనియర్ నాయకులు రాజారాం రెడ్డి కోరారు. పండుగల పేరుతో అధిక శబ్దాలు, డీజేల హోరుకు ప్రాధాన్యత ఇవ్వకుండా భక్తి, సంప్రదాయాలకు పెద్దపీట వేయాలని వారు సూచించారు. వినాయక నిమజ్జన సమయంలో పలుచోట్ల భక్తులు డీజేలకు బదులుగా భజనలు, భక్తిగీతాలు, కోలాటాలతో గణనాథుడిని సాగనంపడం మంచి పరిణామమని నాయకులు పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో దేవీ నవరాత్రి ఉత్సవాలను కూడా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకో వాలని అన్నారు. దేవీ పూజలు కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా మన సంప్రదాయాలు, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను ప్రతిబింబించేలా ఉండాలని వారు అన్నారు. మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా భజనలు, భక్తి కార్యక్రమాలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. డీజేలతో వచ్చే అధిక శబ్దం వల్ల వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బందులు పడే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరి సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఉత్సవాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. భజనలు, భక్తిగీతాలతో జరిగే కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను కూడా చాటుతాయని తెలిపారు. పండుగలను ఘనంగా నిర్వహించడం అంటే భారీ శబ్దాలు, హంగామా చేయడం మాత్రమే కాదని, భక్తితో దేవతలను కొలవడం, సంప్రదాయాలను పాటించడం, అందరినీ కలుపుకుని ముందుకు సాగడమే నిజమైన పండుగ సందేశమని అన్నారు అన్నారు. రాబోయే దేవీ నవరాత్రి ఉత్సవాలను ప్రతి గ్రామంలో భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని వారు ప్రజలకు ఆశించారు.

## వన దుర్గామాత సేవలో టీజీపీఎస్సీ చైర్మన్



పాపన్నపేట, సెప్టెంబర్ 27:(తెలంగాణ పత్రిక)

ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వన దుర్గ భవాని మాత అమ్మవారిని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు వేదమంత్రాలతో అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి ఈత ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గుర్ర వెంకటేశం మాట్లాడుతూ.. ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారు భక్తుల ప్రగాఢ విశ్వాసాన్ని చూర గొంటున్నారని తెలిపారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం పరిధిలోని లింగారావుపల్లి గ్రామానికి చెందిన బక్కి నరసింహ అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తెలంగాణ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గారికి తెలియజేయడంతో మృతుని కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది . ఓరుగంటి వెంకటారెడ్డి 1000 రూపాయలు ఉపసర్పంచ్ బూత్కూరి వెంకట్ రెడ్డి 1000 రూపాయలు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ 2000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఓరుగంటి వెంకటరెడ్డి మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్ ఉప సర్పంచ్ వెంకటారెడ్డి వార్డు సభ్యులు ప్రమోదు సుమన్ రాజేష్ మాజీ అధ్యక్షులు యాదయ్య మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ యాదయ్య వడ్డేమోని యాదయ్య ప్రదీప్ రెడ్డి డీలర్ జంగయ్య వల్లింపుల యాదయ్య జంగయ్య రాజు కుమార్ కిష్టయ్య మల్లయ్య రమేష్ కోటయ్య సాయిలు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట, ముస్కానిపేటలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి భూమిపూజ



ఇల్లంతకుంట సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక

సొంత భవనాలు లేని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు కట్టేందుకు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఆదివారం ఇల్లంతకుంట మండలం ముస్కానిపేట గ్రామంలో కొత్త గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేసి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు.ముస్కానిపేటలో గ్రామ రెవెన్యూ అధికారి భవనం, అంగన్ వాడీ భవనాలను ప్రారంభించిన అనంతరం 30 లక్షలతో చేపట్టనున్న చిరుధాన్యాల గోదాము, 20 లక్షలతో ఎస్సీ కాలనీలో మురుగు కాలువ పనులకు భూమిపూజ చేశారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో బస్టాండ్ ఎదురుగా మురుగు కాలువ పనులకు భూమిపూజ నిర్వహించారు. బస్టాండ్ పరిసరాల్లో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ఉట్కూరి వెంకటరమణారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు, నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, గుడిసె ఐలయ్య, పసల వెంకటి, ఎలగందుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## సుప్రీమ్ పైపులు, ఉత్పత్తులపై ప్లంబర్లకు అవగాహన సదస్సు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 27

సుప్రీమ్ కంపెనీ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో ఆదివారం ప్లంబర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుప్రీమ్ కంపెనీకి చెందిన పైపులు,ఫిట్టింగ్స్,ఇతర ఉత్పత్తుల గురించి ప్లంబర్లకు వివరించారు. పైపుల ఎంపిక, నాణ్యత, వినియోగ విధానం, ఫిట్టింగ్స్ ఏర్పాటు తదితర అంశాలపై కంపెనీ ప్రతినిధులు అవగాహన కల్పించారు. వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడంలో ప్లంబర్ల పాత్ర కీలకమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుప్రీమ్ ఉత్పత్తుల ప్రత్యేకతలు, కొత్త ఉత్పత్తులు, వాటి వినియోగం తదితర అంశాలను ప్రదర్శన ద్వారా వివరించారు. కార్యక్రమంలో జగిత్యాల పట్టణం, పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ప్లంబర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ప్రాంత మేనేజర్ రబి బాబు,అసిస్టెంట్ మేనేజర్ నరేష్,నిర్వాహకులు ఏనుగుల రవి, అధిక సంఖ్యలో ప్లంబర్స్ పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లల తల్లి అదృశ్యం

జగిత్యాల జిల్లా మల్యాల తెలంగాణ పత్రిక: సెప్టెంబర్ 27



మండలంలోని తాటిపల్లి అనుబంధ గ్రామం కొంపల్లికి చెందిన పత్రి సంగీత అనే వివాహిత అదృశ్యమైంది. భర్త రాజశేఖర్ పని నిమిత్తం నిజామాబాద్ వెళ్లగా, ఇంట్లో నిద్రించిన సంగీత ఆదివారం వేకువజామున కనిపించకుండా పోయింది. బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

# అనారోగ్యంతో యువకుడు మృతి

-కుటుంబానికి మనుమయ సంఘం చేయూత



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన యువకుడు శ్రీమంతుల వినయ్ (22) కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధితో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వినయ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ లోని స్వస్తిక్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇటీవలే తండ్రి మల్లేశం కూడా మరణించడంతో తల్లి స్వరూప ఒంటరిగా మిగిలింది. విషయం తెలుసుకున్న ఇల్లంతకుంట పట్టణ మనుమయ సంఘం సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందిస్తామని సంఘం సభ్యులు తెలిపారు.

## కొండగట్టులో న్యాయమూర్తి, సినీ నటుడి దర్శనం

మల్యాల (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 27





కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఈ.వి. వేణుగోపాల్, హనుమాన్ దీక్షలో ఉన్న ప్రముఖ సినీ నటుడు వరుణ్ తేజ్ ఆదివారం దర్శించుకున్నారు. న్యాయ మూర్తికి ఆలయ ఈఓ అంజ నా రెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచగా.. ఆలయ అర్చకులు వేదమం త్రాలతో ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు. హనుమాన్ దీక్షావస్త్రాల్లో విచ్చేసిన సినీ హీరో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సందీప్ ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఎంపీ పోరిక బలరాం నాయక్, ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో







-521 మందికి వైద్య పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 27'

మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఐటీడీఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో చిన్నబోయినపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మెగా వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి లెనిన్ వత్సల్ టోప్పో సమన్వయంతో ఎయిమ్స్ బీబీనగర్, ప్రతిమ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, ఐటీడీఏ పరిధిలోని వైద్య బృందాల సహకారంతో శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 521 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సి జి స్కానింగ్, వివిధ ల్యాబొరేటరీ పరీక్షలతో పాటు మహిళలకు రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించేందుకు మామోగ్రామ్ వంటి ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. దంత, కంటి, ఎముకలు, చిన్నపిల్లల వైద్యం, చర్మవ్యాధులు, ఈ ఎన్ టి తదితర విభాగాలకు చెందిన వైద్య నిపుణులు ప్రజలకు వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి తదుపరి పరీక్షలు, చికిత్సకు సంబంధించిన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ పోరిక బలరాం నాయక్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శలెనిన్ వత్సల్ టోప్పో శిబిరంలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సంబంధిత వైద్య బృందాలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, సమతుల్య ఆహారం, వ్యాయామం, యోగా వంటి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించాలని వైద్య నిపుణులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ బీబీనగర్, ప్రతిమ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు, డిప్యూటీ డీమ్ హెచ్వో డా. క్రాంతి కుమార్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం కరీంనగర్లో ఘన నివాళి

కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కరీంనగర్ మేయర్ కులగాని శ్రీనివాస్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాసరెడ్డి అన్నారు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆదివారం కరీంనగర్ బైపాస్ చౌరస్తాలోని ఆ మహనీయుని విగ్రహానికి మేయర్ కులగాని శ్రీనివాస్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ మేయర్ సునీల్ రావు కార్పొరేటర్లు బీసీ సంక్షేమ శాఖ అధికారులు పద్మశాలి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు తెలంగాణ ఆత్మగౌరవం బడుగు బలహీన వర్గాల హక్కులు సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు పదవులు అధికారాల కంటే ప్రజల హక్కులకే ప్రాధాన్యం ఇస్తూ జీవితాంతం ప్రజాసేవకు అంకితమై మహనీయుడిగా ఆయన సేవలను మేయర్ అడిషనల్ కలెక్టర్ కొనియాడారు కొండా లక్ష్మణ్ బాపూజీ నిస్వార్థ ప్రజాసేవ విలువలతో కూడిన రాజకీయ జీవితం అనగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు తెలంగాణ ఉద్యమం లో ఆయన పోషించిన చారిత్రక పాత్ర వెనుకబడిన వర్గాల హక్కుల కోసం సాగించిన పోరాటం సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం ఎప్పటికీ మరువలేనిదని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు సమాజంలోని అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు సామాజిక న్యాయం అందేలా కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ బిసి సంక్షేమ శాఖ ఎం అనిల్ ప్రకాష్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు కార్పొరేటర్లు పని శెట్టి వసంత లక్ష్మి భూమయ్య వేముల కవిత చంద్రశేఖర్ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం జిల్లా గౌరవ అధ్యక్షులు వాసన రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లాల కృష్ణా హరి జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు గుడిమల్ల శ్రీనివాస్ పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి పోరండ్ల రమేష్ ప్రధాన కార్యదర్శి అల్ప భద్రయ్య మాజీ సుడా డైరెక్టర్ వంగర రవీందర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు మెతుకు కృష్ణ చైతన్య జిల్లా ఉపాధ్యక్షుడు స్వర్గం నరసయ్య ప్రచార కార్యదర్శి మార్గ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# అధికారం మాత్రమే పోయింది. కెసిఆర్ పై అభిమానం మరింత పెరిగింది

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 27 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్లో ఉన్న జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. వివిధ పార్టీల నుండి బి ఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అధికారం మాత్రమే పోయింది రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ పై అభిమానం మరింత పెరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడేళ్లు గడిచిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ని నమ్ముకుంటే కుక్కతోక పట్టుకొని గోదావరి ఈధినట్టేనని అన్నారు. మేం అధికారంలో ఉండి ఉంటే రాయదుర్గం నుండి శంషాబాద్ కు మెట్రో రైలు పూర్తి అయి ఉండేదని తెలిపారు. పార్టీకి ద్రోహం చేసిన ఎమ్మెల్యేలకు ప్రజలు రానున్న రోజుల్లో బుద్ధి చెప్తారని అన్నారు. ప్రకాష్ గౌడ్ పార్టీ మారడంపై ఘాటుగా స్పందిస్తూ తన ఆస్తులను రక్షించుకోవడానికి పార్టీ మారినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డికి రానున్న రోజుల్లో ప్రజలు గట్టిగానే బుద్ధి చెప్తారని అన్నారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో బి ఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,పాడి కౌశిక్,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ రాజేంద్రనగర్ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి. శంషాబాద్ నాయకులు బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోహన్,, బూర్కుంట సతీష్ కొన మల్ల శ్రీనివాస్., గౌస్ పాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనమంతా జనం..... వన దుర్గమ్మకు నీరాజనం

-వన దుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం..

-తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు

-మంజీరాలోపుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

-వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం



పాపన్నపేట, సెప్టెంబర్ 27:(తెలంగాణ పత్రిక)

ఎటు చూసినా జనమే జనం.. అందరిలో భక్తి భావం.. ఆధ్యాత్మిక వాతావరణం ఆలయం చుట్టూ పచ్చని చెట్లు గల గల పారే గంగమ్మ పరవళ్ళు.. ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే వాతావరణం.. ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం ఆదివారం వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయల భక్తులతో జనసంద్రమైంది. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యాం, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి భక్తులు బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల మధ్య బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు మరికొందరు భక్తులు తలానీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

# ఒంటెద్దు పోకడతో దోమకొండ సర్పంచ్ నిర్ణయాలు



**కామారెడ్డి ,సెప్టెంబర్ 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందినకటికే కులస్తులపై ఆగ్రహించిన స్థానికసర్పంచ్ నరసయ్యను నిలదీసిన కటికే కులస్తులు. తాము ఉదయం నుంచి సాయంత్రం వరకు చేసిన పనికి ప్రతిఫలం లేదని కటికే కులస్తుల ఆవేదన దోమకొండ సర్పంచ్ ఐరెని నరసయ్య ఒంటెద్దు పోకడతో తనకు నచ్చినట్లు సొంత నిర్ణయాలు తీసుకొని గ్రామస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కటికే కులస్తులు ఆరోపించారు. దోమకొండ గ్రామపంచాయతీ ముందు శనివారం రాత్రి సర్పంచ్ ఐరెని నరసయ్యను నిలదీశారు. ఈ సందర్భంగా కటికే కులస్తులు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం దోమకొండ గ్రామపంచాయతీలో కటికే కులస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సైతం తాము ధరను పెంచుతామని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. మాంసం ధర పెంపకం విషయంపై కటికే కులానికి సంబంధించిన ఒక వ్యక్తిని గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం రాత్రి దుర్భాషలాడుతూ నీ అంతు చూస్తానని భయభ్రాంతులకు గురి చేయడంతో సర్పంచు బెదిరించిన విషయాన్ని కటికే కులస్తులు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వెంటనే కటికే కులస్తులందరూ గ్రామపంచాయతీ వద్దకు చేరుకొని సర్పంచ్ ఐరన్ నరసయ్యను వివరణ కోరెందుకు ప్రయత్నించగా వారందరిపై ఆవేశంతో ఊగిపోవడంతో కులస్తులందరూ నరసయ్యను నిలదీశారని అన్నారు. కటికే కులస్తులము ఉదయం నుండి సాయంత్రం వరకు మటన్ మార్కెట్ వద్ద మాంసం విక్రయించిన తమ కుటుంబాలు గడవడం లేదని అందుకే ధరను పెంచుతామని గ్రామపంచాయతీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. మటన్ ధర పెంపకం విషయంపై సర్పంచ్ కటికే కులస్తులపై తీవ్రంగా మండిపడుతున్నారని తెలిపారు. సర్పంచు ఐరేని నరసయ్య గతంలో కూడా ఒక కులానికి సంబంధించి విమర్శలు చేయడంతో అట్టి కుల సంఘ సభ్యులు వందల మంది గ్రామపంచాయతీకి చేరుకొని సర్పంచ్ను నిలదీయడంతో తప్పు అయినట్లు క్షమాపణ చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటికైనా సర్పంచ్ నరసయ్య ఒంటెద్దు పోకడలు మానుకొని గ్రామస్తులతో కలిసిమెలిసి ఉండాలని కోరుతున్నట్లు కటికే కులస్తులు ఇతవు పలికారు.

# సుజాతనగర్ లో హరిణి హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన



**సుజాతనగర్, తెలంగాణ పత్రిక: సెప్టెంబర్ 27**

జూలూరుపాడు మండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన ఇంద్రపల్లి హరిణిని దారుణంగా హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సుజాతనగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహిళలు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. అంబేద్కర్ నగర్ కు చెందిన మహిళలు హరిణి చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళులర్పించి, న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ మాట్లాడుతూ.. హత్య జరిగి ఇన్ని రోజులవుతున్నా నిందితుల అరెస్టులో జాప్యం ఎందుకు జరుగుతుందో అర్థం కావడం లేదన్నారు. ఈ విషయంలో రాజకీయాలకు తావు లేకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మాజీ కోఆప్షన్ మెంబర్ సయ్యద్ మీరాబి మాట్లాడుతూ.. రోజురోజుకు సమాజంలో ఆడపిల్లలకు రక్షణ కరువవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ఇలాంటి ఘటనలతో ఎంతో మంది ఆడపిల్లలు హత్యకు గురవుతున్నారని, ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు భయంతో బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని, నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె షకీలా, ఈట వెంకటమ్మ, వేల్పుల వేణమ్మ, గుర్రం ఆరోగ్యం, కేసుపాక సీతారాములు, వేల్పుల బాయమ్మ, కాకటి సరోజిని, గుర్రం కోటేశ్వరి, గద్దల అలివేలు, మంద మెర్సి, కుక్కమూడి అంజమ్మ, వేల్పుల రేణుక, కుక్కమూడి దుర్గ, కవులూరి అరుణ, ఇలారపు ఎస్తేరు, ఈట సంధ్య, వేల్పుల హన్సిక, కుక్కమూడి లాస్య, కాకటి సుందరం, ఎస్.కె హమీద్, దంసలపూరి గాంధీ, కేసుపాక శ్రీను, కుక్కమూడి ప్రసాద్, కత్తి మనోజ్, దంసలపురి పవన్, కాకటి వెంకన్న, కౌలూరి దుర్గారావు, కుక్కమూడి జగదీష్, భద్రం, సాత్విక్, రాకేష్, జాషువా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా: ఉత్తం బాలేరావ్



**-భోసి గ్రామంలో ఘన సన్మానం**

**తానూర్:27సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

మండలంలోని బోసి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ జెడ్పిటిసి ఉత్తమ్ భలే రావు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ సెల్ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలు గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఉత్తం భలేరావ్ మాట్లాడుతూ శ్రీ వరసిద్ధి వినాయకుని ఆశీస్సులతో పదవి దక్కడం సంతోషంగా ఉందన్నారు .తనను కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు తనకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ మండల నాయకులకు కార్యకర్తలకు ఉత్తం భలే రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపుకు కృషి చేస్తానని పేర్కొన్నారు తనకు ఈ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ, నిర్మల్ జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ శ్రీ కట్టే శ్యామ్, ఉత్తమ్ భలేరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 2ఈ కార్యక్రమంలో విడిసిఅధ్యక్షులు రోగిల్ బాలాజీ, ఉపాధ్యక్షులు మాముల్వారగంగాధర్,రజకసంఘంతెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ సుంకిట పోశెట్టి, శ్రీ పవన్ పాండే మహారాజ్, వార్డు మెంబర్ శ్రీ బుట్టి ప్రసాద్, శ్రీ టక్కన్ హన్మాండ్లు, మహాలింగి శివదాసు, శ్రీ కొత్తూరు శంకర్, శ్రీ లోసరం ముత్యం, శ్రీ బ్యాగల్ రఘునాథ్, శ్రీ నరసింహులు, శ్రీ ఎమ్మాయి నాగప్ప, డీలర్ శ్రీ నర్సయ్య, శ్రీ రోగల్ విశ్వనాథ్, శ్రీ అర్దాపూర్ ప్రసాద్, శ్రీ ఉజిగిరి సాయినాథ్, శ్రీ బ్యాగుల హన్మాండ్లు, శ్రీ మహేష్, శ్రీ గైక్వాడ్ సాయినాథ్, శ్రీ ఆసమ్ మాధవ్ తో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ గుహల వద్ద ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం--2026






**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27**

లక్ష్మీదేవిపల్లి మండలంలోని కారుకొండ రామవరం బౌద్ధ గుహల వద్ద ప్రపంచ పర్యాటక దినోత్సవం--2026 వేడుకలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో, జిల్లా పర్యాటక నోడల్ అధికారి బి. అనూష ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) డిఆర్డిఓ ఎం. విద్యా చందన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కారుకొండ రామవరం సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు లక్ష్మీదేవిపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధ్యతాయుతమైన పర్యాటకం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, సుస్థిర పర్యాటకం ప్రాధాన్యతను ప్రధానంగా వివరించారు. కారుకొండ రామవరం బౌద్ధ గుహలు అక్కడి బౌద్ధ సాంస్కృతిక నిర్మాణాల చారిత్రక ప్రాధాన్యత, వాటి పరిరక్షణ ఆవశ్యకతపై బుద్దిస్ట్ సొసైటీ సభ్యులు అవగాహన కల్పించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవంలో భాగంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. విద్యార్థులలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పర్యావరణహిత జీవన విధానం బాధ్యతాయుత ప్రవర్తనపై అవగాహన కల్పించేలా స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టారు. పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రంగా, పర్యావరణహితంగా ఉంచడంలో విద్యార్థులు మరియు యువత భాగస్వామ్యం కీలకమని ఈ సందర్భంగా వివరించారు. పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులకు భద్రత, మార్గదర్శకత్వం అందిస్తూ పర్యాటక రంగ అభివృద్ధికి నిరంతరం సేవలందిస్తున్న టూరిజం పోలీసులను జిల్లా పర్యాటక నోడల్ అధికారి బి. అనూష ఘనంగా సత్కరించి, వారి అంకితభావాన్ని అభినందించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలన్నింటినీ బాధ్యతాయుతమైన, పర్యావరణహితమైన సుస్థిరమైన పర్యాటకాన్ని ప్రోత్సహించే విధంగా నిర్వహించారు. చారిత్రక, సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలను కాపాడుతూ, పరిశుభ్రతను పాటిస్తూ, స్థానిక సమాజ భాగస్వామ్యంతో పర్యాటక అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా తెలియజేశారు.

## కోతూర్‌లో ‘అమ్మకు అక్షరమాల’ ఉల్లాస్ పరీక్ష



**బొంరాస్ పేట్ - తెలంగాణ పత్రిక:**

బొంరాస్‌పేట్ మండలం కోతూర్ గ్రామంలోని పీఎంశ్రీ పాఠశాలలో మహిళా సంఘాల సభ్యులకు ‘అమ్మకు అక్షరమాల’ కార్యక్రమంలో భాగంగా ఉల్లాస్ పరీక్ష నిర్వహించారు. మహిళా సంఘాలకు చెందిన సభ్యులు పరీక్షకు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. పరీక్ష నిర్వహణలో భాగంగా పరిశీలకులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఐకేపీ సీసీ, ఎంఈవో, జజ, మౌలాలు పాఠశాలకు హాజరై ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష సజావుగా జరిగేలా సంబంధిత సిబ్బంది అవసరమైన ఏర్పాట్లు చేశారు. మహిళా సంఘాల సభ్యులు పరీక్షలో పాల్గొని తమకు అందించిన అక్షరాస్యతకు సంబంధించిన అంశాలపై పరీక్ష రాశారు. మహిళల్లో చదవడం, రాయడం వంటి ప్రాథమిక అక్షరాస్యత నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు నేర్చుకున్న అంశాలను పరీక్షించేందుకు ఉల్లాస్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యుల పాల్గొనడం ద్వారా అక్షరాస్యతపై వారి ఆసక్తి వెల్లడైందని తెలిపారు.

## మెట్లకుంటలో SHG చిన్న సంఘాల శిక్షణ కార్యక్రమం



**బొంరాస్ పేట్ - తెలంగాణ పత్రిక:**

మెట్లకుంట VO-1 పరిధిలో స్వయం సహాయక సంఘాల (SHG) చిన్న సంఘాల సభ్యులకు VPRP శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో CC, VOA, CRP\T, VO OB\T పాల్గొని సంఘాల నిర్వహణ, పొదుపులు, రుణాల వినియోగం, గ్రామ సంఘం కార్యకలాపాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. సంఘాల ద్వారా క్రమం తప్పకుండా పొదుపులు చేయడం, అవసరమైన సమయంలో రుణాలను సద్వినియోగం చేసుకోవడం, తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. గ్రామస్థాయిలో మహిళా సంఘాలు సమర్థవంతంగా పనిచేస్తే కుటుంబాల ఆర్థిక పరిస్థితితో పాటు గ్రామ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని వివరించారు. మెట్లకుంట గ్రామ సంఘం పొదుపులు, రుణాల నిర్వహణలో మంచి స్థాయిలో కొనసాగుతోందని శిక్షణలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. సంఘ సభ్యులు ఐక్యతతో ముందుకు సాగుతూ వీఓ ద్వారా అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం

**- హరి అశోక్ కుమార్**




**జగిత్యాల, సెప్టెంబర్ 27 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల జిల్లాలోని మెట్పల్లి కోరుట్ల డివిజన్ల మండలాలకు చెందిన నిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రుల ఫిర్యాదులపై వారి కొడుకులు కూతుర్లు కోడళ్ళను ఆదివారం సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ కు ముందు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్బంగా ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు వృద్ధుల చట్టం శిక్షలను వారి తల్లిదండ్రుల నుంచి పొందిన ఆస్తులు తిరిగి వారి పేరిట మార్చే వీలుందని వివరిస్తూ కౌన్సిలింగ్ చేయడంతో వారు స్పందించి తమ తల్లిదండ్రుల పోషణ రక్షణ బాగోగులు మా భాద్యతేనని అఫిడవిట్స్ సమర్పించి వెంట తీసుకెళ్లారు. తమకు భోజన సౌకర్యం కల్పించి సమస్యలు పరిష్కరించిన హరి అశోక్ కుమార్ కు ఆ వృద్ధ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కౌన్సిలింగ్ లో పిసి హన్మంత్ రెడ్డి గౌరిశెట్టి విశ్వనాథము పూసాల అశోక్ రావ్ వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ కండ్ల గంగాధర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక


## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్.**



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28

సెప్టెంబర్ 28 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సభ్యుడిగా డాక్టర్ బాలు నియామకం

కామారెడ్డి ,సెప్టెంబర్ 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సభ్యులుగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, కామారెడ్డి రక్తదాతల సమూహా వ్యవస్థాపకులు డాక్టర్ బాలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఈసీ సభ్యులు డాక్టర్ బాలు మాట్లాడుతూ వ్యక్తిగతంగా 84 సార్లు రక్తదానం చేయడం జరిగిందని, 2007 నుండి నుండి రక్తదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని, వేలాదిమందికి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని,తల సేమియా బాధిత చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ, రక్తదానం పైన అవగాహన కార్యక్రమాలను,ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని అవకాశం కల్పించిన రెడ్ క్రాస్ సభ్యుల కృతజ్ఞతలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి సిద్ధంగా ఉంటానని తెలియజేశారు.

## దాల్ మల్కపల్లి వద్ద అక్రమంగా తరలిస్తున్న వడ్ల లారీ పట్టివేత



కామారెడ్డి, సెప్టెంబర్ 27, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల పరిధిలోని దాల్ మల్కపల్లి వద్ద వడ్లను అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. సంగారెడ్డి జిల్లా శంకరంపేటలో ధాన్యం లోడ్ చేసుకొని కామారెడ్డి జిల్లా బాన్సువాడ, ఎల్లారెడ్డి మీదుగా ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్తున్న లారీ (ఏూ 05 ఖఙ 4689)ని అక్రమ రవాణా గా గుర్తించారు. వడ్ల లారీ అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు బాన్సువాడకు చెందిన నలుగురు రిపోర్టర్లు ఆ లారీ వద్దకు చేరుకున్నారు. అప్పటికే రెండు లారీలు అక్కడి నుంచి వెళ్లిపోగా, మరో లారీని వారు నిలిపి వేసినట్లు తెలుస్తోంది. లారీలోని వడ్ల వ్యవహారంపై వ్యాపారితో వారు బేరసారాలు జరుపుతున్న సమయంలోనే పెట్రోలింగ్‌కు వచ్చిన ఎల్లారెడ్డి పోలీసులు గుర్తించారు. నలుగురు విలేకరులు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని లారీ డ్రైవర్ పోలీసులకు చెప్పడంతో వెంటనే లారీతో పాటు కారులో ఉన్న నలుగురు రిపోర్టర్లను ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విలేకరులకు చెందిన కారును, 4 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం నలుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. వడ్ల తరలింపునకు సంబంధించిన పత్రాలు, ఎవరి పాత్ర ఉందనే అంశాలపై విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి.

# డేటింగ్ యాప్ పరిచయం- ఫ్లాట్ అమ్మి రూ.4.91 కోట్లు పోగొట్టుకున్న లాయర్

తెలంగాణ పత్రిక, (సెప్టెంబర్ 27) హైదరాబాద్ :

డేటింగ్ యాప్‌లో ఏర్పడిన పరిచయం ఓ యువ లాయర్‌ను భారీ సైబర్ మోసంలోకి నెట్టింది. హైదరాబాద్‌కు చెందిన 27 ఏళ్ల న్యాయవాది ప్రైవేట్ చాట్స్, ఫొటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని సైబర్ నేరగాళ్లు చేసిన బ్లాక్‌మెయిల్‌కు గురై ఏకంగా రూ.4.91 కోట్లు కోల్పోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. నిందితుల ఒత్తిడి తట్టుకోలేక కుటుంబ సభ్యుల ఖాతాల్లోని డబ్బుతో పాటు చివరకు తన సొంత ఫ్లాట్‌ను సైతం విక్రయించి ఆ మొత్తాన్ని వారికి బదిలీ చేసినట్లు సమాచారం.పోలీసుల వివరాల ప్రకారం.. 2025 ఆగస్టులో బాధితుడికి డేటింగ్ యాప్ ద్వారా ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. తనను సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిగా పరిచయం చేసుకున్న సదరు వ్యక్తి కొంతకాలం బాధితుడితో తరచూ చాటింగ్ చేసినట్లు తెలుస్తోంది. పరిచయం పెరిగిన తర్వాత వ్యక్తిగత విషయాలు, ప్రైవేట్ చాట్స్, ఫొటోలు, వీడియో కాల్స్ వరకు వ్యవహారం వెళ్లింది. ఈ క్రమంలో బాధితుడు తన వ్యక్తిగత సమాచారాన్ని అవతలి వ్యక్తితో పంచుకున్నాడు.ఆ తర్వాత అసలు మోసం మొదలైనట్లు పోలీసులు చెబుతున్నారు. తొలుత కుటుంబ అవసరాలు, తండ్రి అంత్యక్రియల పేరుతో డబ్బులు అడిగినట్లు సమాచారం. బాధితుడు పలు యూపీఐ లావాదేవీల ద్వారా రూ.4.3 లక్షలు చెల్లించాడు. అనంతరం డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో తన వద్ద ఉన్న వ్యక్తిగత చాట్స్, ఫొటోలు, ఇతర సమాచారాన్ని కుటుంబ సభ్యులకు, సోషల్ మీడియాలో పెడతానంటూ బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బెదిరింపులకు భయపడిన బాధితుడు తొలుత తన ఖాతాలోని డబ్బును చెల్లించాడు. ఆ తర్వాత కుటుంబ సభ్యుల ఖాతాల్లోని సొమ్మును కూడా బదిలీ చేసినట్లు తెలుస్తోంది. అయినా నిందితుల డిమాండ్లు ఆగలేదు. చివరకు తన సొంత ఫ్లాట్‌ను విక్రయించి వచ్చిన డబ్బును కూడా వారికి పంపినట్లు సమాచారం. ఇలా మొత్తం 241 లావాదేవీల్లో రూ.4.91 కోట్లు బదిలీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. డబ్బులు చెల్లించినా బెదిరింపులు కొనసాగడంతో తాను భారీ సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన బాధితుడు చివరకు కుటుంబ సభ్యులకు విషయం చెప్పి సైబర్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఫిర్యాదుపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేసు నమోదు చేసి



లావాదేవీలు, బ్యాంకు ఖాతాలు, ఫోన్ నంబర్లు, చాటింగ్ వివరాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**-డేటింగ్ యాప్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి**

డేటింగ్ యాప్‌లలో పరిచయమయ్యే వ్యక్తులతో వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు, సున్నితమైన సమాచారాన్ని పంచుకోవద్దని సైబర్ భద్రతా అధికారులు సూచిస్తున్నారు. ప్రైవేట్ సమాచారం బయటపెడతామంటూ ఎవరైనా బెదిరిస్తే భయపడి డబ్బులు చెల్లించకుండా వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆలస్యం చేసే కొద్దీ నష్టాన్ని పెంచుకునే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# విద్యతోపాటు విలువలు నేర్పాలి

**-విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి**

**-127 పాఠశాలల కరెస్పాండెంట్లు, ఉపాధ్యాయులకు సత్కారం**

**-ముఖ్య అతిదులుగా విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి**

తెలంగాణ పత్రిక సెప్టెంబరు 27 యాదాద్రి భువనగిరి :

విద్యార్థులకు పాఠ్యాంశాలతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, దేశభక్తిని నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. భువనగిరిలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ట్రస్మా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు ఆధ్వర్యంలో ఆదివారం గురుపూజోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు సరస్వతీదేవి విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 127 పాఠశాలల ప్రతినిధులకు సన్మానం జిల్లాలోని 17 మండలాలకు చెందిన 127 పాఠశాలల కరస్పాండెంట్లు, ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక బోధనా పద్ధతులను అవలంబించాలని, విద్యార్థుల్లో సృజనాత్మకత, ప్రశ్నించే తత్వం, నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమన్నారు. బడ్జెట్ పాఠశాలల కరస్పాండెంట్ల సమస్యల



పరిష్కారానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, ట్రస్మా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, గాదె సోమిరెడ్డి, జిల్లా కోశాధికారి వంగూరి పాండు, గౌరవ సలహాదారు మిర్యాల దుర్గప్రసాద్, పట్టణ అధ్యక్షుడు కాటా చిన్నప్ప, ప్రధాన కార్యదర్శి యాదయ్య, రంగారావు, భాగ్యలక్ష్మి, మంజుల, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పార్క్‌లో ఘనంగా కాంగ్రెస్ సేవాదళ్ జెండా ఆవిష్కరణ

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27 భువనగిరి:

భువనగిరి పట్టణంలోని గాంధీ పార్క్‌లో ఆదివారం కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, మహాత్మా గాంధీజీ ఆశయాలు, సేవాదళ్ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షేక్ వాజీద్, పీసీసీ జనరల్ సెక్రటరీ పోత్నుక్ కుమార్, పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జయంగీర్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర నాయకులు దరిపల్లి ప్రవీణ్ కుమార్, 34 వ వార్డు కౌన్సిలర్ సరిగడ అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సుబ్బారి శ్రీనివాస్, కాంగ్రెస్ సేవాదళ్ మాజీ అధ్యక్షులు సామల రవీందర్, కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ నాయకులు ఆడెపు రాజేశ్వర్, కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ డాకూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ నజీర్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ రఫీయుద్దీన్ గోరే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడెల్లి రమేష్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు అంకం రాజు, బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఉప్పునూతల రాజా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు క్రమశిక్షణ, సేవా భావంతో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, సామాజిక సేవా కార్యక్ర మాల నిర్వహణకు సేవాదళ్ కార్యకర్తలు ముందుండాలని



సూచించారు. భువనగిరి నుంచి కాంగ్రెస్ సేవాదళ్ కార్యకలాపాలను మరింత విస్తృతం చేస్తూ, యువతను, ప్రజలను సేవా కార్యక్రమాల్లో భాగస్వా ములను చేయాలని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు, కాంగ్రె స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 15 కేంద్రాల్లో ఉల్లాస్ పరీక్షలు

**-675 మంది మహిళా సంఘ సభ్యులతో విజయవంతంగా నిర్వహణ**

తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 27 కామారెడ్డి ప్రతినిధి:

మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించడంతో పాటు చదవడం, రాయడం వంటి ప్రాథమిక అక్షరజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన "అమ్మకు అక్షరమాల--ఉల్లాస్" కార్యక్రమంలో భాగంగా రాజంపేట మండలంలో ఉల్లాస్ పరీక్షలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పరీక్షలకు హాజరయ్యారు. రాజంపేట మండల వ్యాప్తంగా 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి 675 మంది మహిళా సంఘ సభ్యులకు పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. మహిళలు ఉత్సాహంగా పరీక్షలు రాసి తమ అక్షరజ్ఞానాన్ని పరీక్షించుకున్నారు. మహిళల్లో అక్షరజ్ఞానం ఎంతో ముఖ్యం ఈ సందర్భంగా ఏపీఎం రాజారెడ్డి మాట్లా డుతూ మహిళల ఆర్థిక సాధికారతతో పాటు అక్షర జ్ఞానం, విద్య, అవగాహన కూడా ఎంతో అవసరమన్నారు. మహిళలు చదవడం, రాయడం నేర్చుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాలను సులభంగా అర్థం చేసుకోవడంతో పాటు కుటుంబం, పిల్లల విద్యాబి, వృద్ధిలో మరింత చురుకైన పాత్ర పోషించగలరని తెలిపారు. అక్షరజ్ఞానం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దిస్తుందని, ఇలాంటి కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. ఐదు గ్రామాల్లో పరీక్షా కేంద్రాల పరిశీలన కామారెడ్డి జిల్లా పరిశీలకులు ఎం.ఏ. మొయిజ్ రాజంపేట మండలాన్ని



సందర్శించి రాజంపేట, శివాయిపల్లి, తలమడ్ల, అరగొండ, కొండాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. మహిళా సభ్యులతో మాట్లాడి పరీక్షల నిర్వహణ, కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలి ంచారు. పెద్ద సంఖ్యలో మహిళలు పరీక్షలకు హాజరు కావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని పలు పరీక్షా కేంద్రాలను ప్రజాప్రతినిధులు, సర్పంచులు కూడా సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. అధికారులు, సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యం ఈ కార్యక్ర మంలో ఏపీఎం రాజారెడ్డి, మండల అధ్యక్షు రాలు సుతారి లక్ష్మి, కార్యదర్శి లత, కోశాధికారి లావణ్య, వివిధ గ్రామ సంఘాల అధ్యక్షురాలు, కార్యదర్శులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. సీసీలు దుర్గాదాస్, సాయిల సాయిబాబా, గంగ ప్రసాద్, గ్రామ సంఘాల వీవీఏలు, పుస్తక నిర్వా హకులు తదితరులు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. మహిళలకు అక్షర జ్ఞానం అందించడం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొ ందించడం, సమాజంలో మహిళల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నిర్వహించిన "అమ్మకు అక్షరమాల--ఉల్లాస్" కార్యక్రమానికి రాజంపేట మండలంలో విశేష స్పందన లభించింది.

# సిరిసిల్లకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సూటి ప్రశ్నలు





తెలంగాణ పత్రిక హైదరాబాద్

సిరిసిల్ల అభివృద్ధి, 8 వేల ఎకరాల భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా తొలిసారిగా సిరిసిల్లకు వస్తున్న ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి హోదాలో వస్తున్నందున రాజకీయ విమర్శలకు కాకుండా ప్రజల సమస్యలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వర్గాన్ని మోసం చేసిందని, 420 హామీల్లో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ నాయకులు 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని దోచుకున్నారని, 2,400 ఎకరాలను రికవరీ చేశామని అసెంబ్లీలో సీఎం చేసిన ఆరోపణలు నిరాధారమని కేటీఆర్ కొట్టిపారేశారు. 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1,272 ఎకరాలు, సిరిసిల్ల నియోజకవర్గంలో కేవలం 204 ఎకరాలు మాత్రమే పంపిణీ జరిగిందని వివరించారు. ఆరోపిస్తున్న 8 వేల ఎకరాల భూమి ఎక్కడ ఉంది, రికవరీ చేసిన 2,400 ఎకరాలు ఏ గ్రామం, ఏ సర్వే నంబర్ పరిధిలో ఉన్నాయో స్పష్టం చేస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలని, లేనిపక్షంలో సిరిసిల్ల ప్రజలకు సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నేతన్నల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసిందని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాంలు, కేసీఆర్ కిట్ ఆర్డర్లతో ఏడాది పొడవునా ఉపాధి కల్పించి, వస్త్ర ఉత్పత్తుల టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.1,000 కోట్లకు పెంచామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పథకాన్ని నిలిపివేసి, ఇతర ఆర్డర్లను దళారులకు కేటాయించడంతో నేతన్నలకు పనిలేకుండా పోయిందని మండిపడ్డారు. రూ.60 కోట్ల పెండింగ్ బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారు, 10 శాతం యార్న్ సబ్సిడీని ఎప్పుడు విడుదల చేస్తారు, నిలిపివేసిన రూ.5 లక్షల నేతన్న బీమాను ఎప్పుడు పునరుద్ధరిస్తారో స్పష్టమైన తేదీలు ప్రకటించాలని కోరారు. అలాగే యార్న్ డిపోను వేములవాడలో కాకుండా సిరిసిల్లలోనే ఏర్పాటు చేయాలని, రూ.387 కోట్లతో నిర్మించిన వీవింగ్ పార్క్‌ను ప్రారంభించి 4,416 అధునాతన మరమగ్గాలను కార్మికులకు అప్పగించాలని, మరమగ్గాలు, చేనేత అభివృద్ధి కార్పొరేషన్లను పునరుద్ధరించి స్థానిక పద్మశాలి నాయకుడిని చైర్మన్‌గా నియమించాలని, పద్మశాలి సంక్షేమ భవన నిర్మాణ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై స్పందిస్తూ, బీఆర్ఎస్ హయాంలో 56 వేల మంది రైతులకు రూ.532 కోట్ల రైతుబంధు ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిన రైతుబంధు బకాయిలు, కౌలు రైతులకు ఇస్తామన్న రూ.15 వేల సహాయం, రూ.2 లక్షల సంపూర్ణ రుణమాఫీ, రైతుబీమా పునరుద్ధరణపై సీఎం ప్రకటన చేయాలన్నారు. కాళేశ్వరం 9వ ప్యాకేజీలో భాగమైన మల్కపేట రిజర్వాయర్ నుంచి అప్పర్ మానేరుకు నీటి తరలింపు పనులు, డిస్ట్రిబ్యూటరీ కాలువల మంజూరు, మార్కెట్ గోదాముల సామర్థ్యం పెంపునకు నిధులు కేటాయించాలని కోరారు. 366 ఎకరాల్లో ఆక్వా హబ్, 309 ఎకరాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ పనులను వేగవంతం చేసి యువతకు ఉపాధి కల్పించాలని, రూ.400 కోట్లతో మంజూరైన జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 'మన ఊరు-మన బడి' పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సిరిసిల్ల పట్టణాభివృద్ధికి రూ.1,564 కోట్లు, గ్రామీణ రోడ్లకు రూ.1,000 కోట్లు, మిషన్ భగీరథకు రూ.1,132 కోట్లు వెచ్చించామని, కాంగ్రెస్ వచ్చాక కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. నిబంధనలకు విరుద్ధంగా రద్దు చేసిన సహకార విద్యుత్ పంపిణీ సంస్థ (సెస్) రద్దుపై, సర్దాపూర్ బెటాలియన్ పోలీసులకు ఇచ్చిన 'ఏక్ పోలీసు' హామీపై సీఎం సమాధానం చెప్పాలని కోరారు. మహిళలకు నెలకు రూ.2,500 మహాలక్ష్మి పథకం బకాయిలు, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం, ఆసరా పెన్షన్ల పెంపుతో పాటు 33 నెలల పెన్షన్ బాకీలు, విద్యార్థినులకు స్కూటీలు, ఆటో డ్రైవర్లకు రూ.12 వేల సహాయం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో సీఎం ప్రకటించాలన్నారు. ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి చేరుస్తామన్న హామీని నెరవేర్చాలని, నిలిచిపోయిన చేపపిల్లలు, గొర్రెల పంపిణీ, దళితబంధు, బీసీబంధు పథకాలను పునరుద్ధరించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు బాండ్ పేపర్లపై ఇచ్చిన హామీలు, 100 రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారెంటీలపై సిరిసిల్ల వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టమైన హామీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ఇది ఎల్నినో తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ సృష్టించిన కృత్రిమ కరువు

**-తెలంగాణ ప్రాజెక్టుల్లో నీళ్లున్నా ఆంధ్రాకు తరలిస్తూ రైతుల పొట్ట కొడుతున్న రేవంత్ ప్రభుత్వం..!**

తెలంగాణ పత్రిక ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో ఎండిపోయిన పంటలను పరిశీలించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొల్లాపూర్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో నీళ్లు పుష్కలంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే నేడు తెలంగాణ రైతాంగం తీవ్ర కరువును ఎదుర్కొంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని దేశిటిక్యాల గ్రామ శివారులో ఆయన పర్యటించి, సాగునీరు అందక ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకుని వారికి భరోసా కల్పించారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు: అన్నదాతల కంట్లో నీళ్లు తెస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రతిరైతుకు న్యాయం జరిగేంత వరకు, సాగునీటి సమస్య పరిష్కారమయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం ఆగదని స్పష్టం చేశారు. రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీస్తామని తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఇది ప్రకృతి వైపరీత్యాల వల్ల, ఎల్నినో ప్రభావం వల్ల వచ్చిన కరువు కానే కాదని, ఇది పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిపెట్టిన కృత్రిమ కరువు అని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు పుష్కలంగా ఉన్నా పట్టించుకోకుండా, మన నీళ్లను ఆంధ్రాకు తరలిస్తూ పాలమూరుతో పాటు రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పంటలను ఎండబెడుతున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో కళకళలాడిన తెలంగాణ పొలాలు, నేడు కాంగ్రెస్ పాలనలో నెర్రెలు బారుతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో కేటీఆర్ వెంట మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, సి. లక్ష్మారెడ్డి, వి. శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి తదితర ప్రముఖ బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# వానపాములు కూడా బుసలు కొడుతున్నాయి.. టైమ్ వచ్చాక ఎవరినీ వదిలిపెట్టం కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు.!





తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ పాలన తీరుపై భారత్ రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజేంద్రనగర్‌లో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన అధికార పక్షంపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రస్తుతం విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయని ఎద్దేవా చేశారు. ఈ మధ్య రోజుల్లో వానపాములు కూడా బుసలు కొడుతున్నాయని, అయితే ప్రతిపక్షాలను, ప్రజలను భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మాది ఫ్యూచర్ సీట్ కాదు, ఫార్మా సీట్ అని స్పష్టం చేసిన ఆయన, ఫస్ట్ హాఫ్ డిజాస్టర్ అయినంత మాత్రాన సినిమా అయిపోలేదని, రాబోయే రోజుల్లో ఈ నేలకు ఉన్న తిరుగుబాటు తత్వమేంటో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిసొస్తుందని అన్నారు. డీజేలు బంద్ చేయించడమే పనిగా పోలీసులు పనిచేస్తున్నారని ఆరోపించిన కేటీఆర్, అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని, చట్టాలను పక్కనబెట్టి ప్రవర్తిస్తున్న వారు రేపటి రోజున తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. మరో రెండేళ్లలో వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేస్తూ, సరైన సమయం వచ్చినప్పుడు ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రతి విషయాన్ని గుర్తుపెట్టుకుని మరీ లెక్క తేలుస్తామని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలపై మండిపడిన బీఆర్ఎస్ నేత, ఇళ్లను కూల్చివేయకుండా మూసీ నదిని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదని విమర్శించారు. భూములు అమ్ముకోవడం, పేదల ఆస్తులను కొల్లగొట్టడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపించారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గుర్తుచేస్తూ, ఒకవేళ కేసీఆర్ గారే సీఎంగా ఉండి ఉంటే ఈపాటికి శంషాబాద్ వరకు మెట్రో రైలు అందుబాటులోకి వచ్చి ఉండేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.